RegNo. M. 3154.

జమీందారీ రద్దుసంచిక

7-9-49 బుధవారము

జమీందారైతులకు నేటితో విముక్తి

ESTD 1930

జమీందారైతు

2 అణాలు

"THE ZAMIN RYOT" An Andhra National Kisan Weekly, Nellore.

సంపుటి 20	సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు	సంచిక 36

అన్ని రాష్ట్రాల జమీందారైతులకు ఇది విమోచన దినమే!

ఇక ప్రత్యేక ఇనాం రద్దు చట్టాన్ని తేవలసిందిగా కోరుతున్న ఇనాందారైతులకు తోడ్పడవలసియున్నదని ఆచార్యరంగా

పర్మనెంటు సెటిల్మెంటు మరణ కాలపు మొదటి గంటానినాదం ప్రయోగించబడుతూంది

మాజీ రివిన్యూమంత్రి, కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారి సందేశము



మద్రాసురాష్ట్రంలో అనేక ఎస్టేట్లకు 'సనద్ మిల్కియాత్ ఇస్తిమ్రార్'ను మంజూరుచేస్తూ జారీచేయబడిన పర్మనెంట్ సెటిల్ మెంటు రద్దు శాసనం జరిగిన 1802 సంవత్సరం జూలై 18 తేదీకి సరిగా 147 ఏండ్లు పూర్తిఅయినవని. రైత్వారీపద్ధతిని ప్రవేశపెట్టడానికి సర్ థామస్ మన్రో యొక్క కృషి మూలాన, పర్మనెంటు సెటిల్ మెంట్ మద్రాసురాష్ట్రంలో మూడో వంతు వైశాల్యానికిమాత్రమే పరిమితం చేయబడ్డది. తూనాటనలజైవీడు సంస్థానాలంలో పెద్దఎస్టేట్లుతప్పనిదిచిమధ్యరకపు ఎస్టేట్లలోనూ, చిన్నచిన్న ఎస్టేట్లలోనూ, చాలావాటిలో చేతులు మారాయి. అయినప్పటికీ పద్ధతి అట్లనేవున్నదీ, పరిస్థితికూడా అలానేవున్నది. మరింత ఎక్కువగా అధికారాన్ని జమీందార్లు తమ పిడికిటపట్టటం, ఎస్టేట్లలోని రైతులను పీడించడం,– వీటి చరిత్రే అది. తర్వాత కాసవ రూపంగా జరిగిన ప్రయత్నాలన్నీకూడా రైతుపరిస్థితిని ఏదోకొంతకాగు చేయటానికితోడుపడ్డాయేగానీ, నానాటికి పెరిగిపోతున్న శిస్తుభారాన్నుంచిగానీ, నీటిపారుదల సౌకర్యాలకుమరమ్మతులేకుండా పోవటంనుంచిగానీ, జమీందారీపరిపాలనచేతుల్లో ప్రతినిత్యమూ అనుభవిస్తున్న నూటిపోట్లనుంచిగానీ కాపాడింది కాదు.

భూభారమందు తనభూమిని అన్యాక్రాంతము చేయరూడదనిశాసిస్తూ మద్రాసుప్రభుత్వం ముందంజవేసింది. దానిపెంటనే శిస్తుతగ్గింపు చట్టాన్ని చేసి రైతుకుతోడ్పడింది. అసలు రద్దుచేయటమే అన్నిటికంటె శిరోభూషణమైన చట్టము. యిక జమీందారీ రద్దుచట్టం 1949 సంవత్సరం సెప్టెంబరు 7 తేదీ ఆచరణలోకివస్తున్నది. పర్మనెంటు సెటిల్ మెంటుయొక్క మరణకాలపు మొదటిగంటానినాదం ప్రయోగించబడుతూంది. రాష్ట్రములోని ప్రతి పెద్దఎస్టేటుకూడా ప్రభుత్వ స్వాధీనము కాబోతున్నది. నలిగిపోతున్న జమీందారీ రైతుల విమోచానికై పాటుపడుతుండిన ప్రతి ఒక్కనికీ ఇది పర్వదినమే. అందులోనూ, దాదాపు రెండు దశాబ్దాలగా, దీనికై కృషిచేస్తున్న 'జమీందారైతు'కు మరింత సుఖదాయకమైనదినం. పరిస్థితులమార్పుకు అనుకూలంగా 'జమీందారైతు'ను అభివృద్ధిచేయగలదని ఆశిస్తున్నాను. —సంపాదకుడు.

★ జమీందారీ విధాన పెను భూతపీడ వదలి స్వేచ్ఛావాయువులు పీల్చే ఎస్టేటు ప్రజలకు నాహృదయపూర్వక అభినందనలు.

జమీందారైతు విమోచనకై తను ధన మానవప్రాణంబు లర్పించిన త్యాగశీలురకు నా అభినందనలు. క్రైస్తింక్

గొగ్గెపాటి వెంకటసుబ్బయ్య



"మొదటిజట్టు జమీందారీలను మద్రాసుప్రభుత్వం స్వాధీనంచేసుకొంటున్న సెప్టెంబరు 7 తేదినాడు 'జమీందారైతు విమోచనదినాన్ని' జరపవలసినదిగా ఆంధ్ర రైతాంగానికి విజ్ఞప్తిచేస్తూ, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య రంగా పత్రికాప్రకటన వేస్తూన్నారు. ఆంధ్ర రైతాంగాన్ని, జమీందారైతులను, శ్రీ ఆర్. మండలేశ్వరశర్మ, శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడు, వెంకటగిరివారైన కటికినేని సోదరులు, వల్లభనేనివారు శ్రీ జి. వి. సుబ్బయ్య, శ్రీ అవంటి సత్యనారాయణ(విశాఖపురం), శ్రీ సింహాద్రి సూర్యనారాయణ (బొబ్బిలి), శ్రీ కె. వెంకటనారాయణ (పాలూరు), శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ యస్. సుబ్రహ్మణ్యరాజు, శ్రీ మునస్వామినాయుడు, శ్రీ యస్. వి. నాయుడు (చిత్తూరు), శ్రీ శ్యాం భాటు, శ్రీ లచ్చన్న, శ్రీ డి. యస్. రెడ్డి(విశాఖ), శ్రీ రంగారావు (మునగాల) తదితర జమీందారైతు నాయకులు జమీందారీల రద్దుకారకు 1929 నుంచీ చేస్తున్న అవిరతకృషిని అభినందిస్తూ ప్రొ॥ రంగాగారు "జమీందారీలను తక్షణం రద్దుచేయాలి" అనే నినాదాన్ని ఆంధ్రదేశమే మొట్టమొదట ఇచ్చిందన్నారు. "ఆంధ్రదేశంలోని జమీందారైతులు 1929 లోనే ఒక దృఢమైన సంఘంగాయేర్పడి ఆనేక పోరాటాల్లో ఒంటరిగానిలబడి, దేశమంతటా ఈఉద్యమం వ్యాపించటానికి మార్గదర్శకులైనారు. 1935 లో మేము నిర్మించిన అఖిల భారతకిసాన్ కాంగ్రెస్ ఈకార్యక్రమమును నెత్తిన కత్తినిగ్రహించి, వేదరైతులనుపేల్చి, చట్టబద్ధమైన పన్నులరూపంగానూ, చట్టబద్ధముకాని పన్నుల రూపంగానూ 25 కోట్ల రూపాయలు రాబట్టుకున్న ఈ జమీందారీలను సత్వరమే రద్దుచేయాలని దేశవ్యాప్తమైన ప్రచారాన్ని ప్రారంభించిరి. ఆసమయంలో స్వరాజ్యసాధనే మొదటివనే అభిప్రాయంతో పలువురు కాంగ్రెస్‌వాదులు యీ

—కొరవ 8 పేజీలో

నెల్లూరు మణికాకేసరు

వచ్చుచున్నది

★ ★ ★

స్వస్తిక్ ఫిలిమ్సువారి తెలుగుచిత్రం

ధర్మాంగద

కృష్ణవేణి - బుచ్చయ్యచౌదరి - లింగమూర్తి

డాక్టరు సుబ్బారావు - రాజబాబు నటించారు

స్టేట్సు పోయాయి - ఎస్టేట్సు పోతున్నాయి

శ్రీ కళా వెంకట్రావు

ప్రాతఃస్మరణీయులైన ఒక మహాశక్తివ్యక్తి మార్గదర్శకత్వంలో - అపూర్వమైనవిధంగా భారతదేశం స్వాతంత్ర్యాన్ని సాధించింది. 1947 ఆగస్టు 15 తేదీ విదేశీపాలనకు విలుప్తంకేసి ఒక ప్రధానసమస్యను పరిష్కృతంచేసిందిగాని, దానితోపాటు కొత్తసమస్యలను తెచ్చిపెట్టింది.

దేశం రెండుగా విభజింపబడింది. ఇండియా అని పిలువబడేదానిలో భారతసంస్థానాల పేరిట ఎన్నో రాజ్యాలు వుండిపోయాయి. అవి పెద్దవి, చిన్నవి అనంతంగా వున్నాయి. వాటికి వాటి స్వంతప్రభుత్వాలుండేవవి. ముఖ్యంగా మధ్యయుగం, భూస్వామ్య ప్రభుత్వాలు అందు వెలసి వుండేవవి. బ్రిటిష్ ఆధిపత్యం వాటిపై అంతరించడంతో అవి సర్వ స్వతంత్రంగా నిలబడ్డాయి.

వీటన్నిటిని మనదేశంలో చేర్చడం - సాధ్యమైతే ఏకప్రభుత్వం క్రిందకు తేవడమే ప్రధానంగా మనదేశ అగ్రనాయకుల ఎదుర్కొన్న ప్రధానసమస్య. దీన్ని సాధించడమంటే స్వాతంత్ర్యాన్నే సాధించినంత పెద్దసమస్యగా యిది పరిణమించింది. మనది శాంతిప్రియుల జాతిగా అహింస, సత్యాగ్రహాలు మన ఆయుధాలుగా వుంటున్నవి. లాఠీగాని, ఒక్క బుల్లెట్ గాని వుపయోగించకుండానే, కడకు ఒక కఠినమైన పలుకు పలకకుండానే, యీ రెండుసంవత్సరాల కొద్ది కాలవ్యవధిలో సర్దార్ పటేల్ రెండవ విప్లవము సాధించాడు. అన్నిసంస్థానాలు యిండియాలో విలీనంకావడమో, లేక కొన్నికొన్ని చేరి యూనియన్లుగా ఏర్పడడమో జరిగింది. చాలా కొద్దిమాత్రమే విడిగావుండిపోయాయి. అవి మన దేశీయ ప్రభుత్వ ఆధిపత్యంక్రింద యూనియన్ గా వుంటవి. వాటి రాజ్యాంగచట్టాలు, రాష్ట్రాలకు సరిపోయేవిధంగా మార్చబడి, వాటిమధ్యమిగిలివున్న భేదాలుకూడా తొలగించబడినవి.

సంస్థానాలే పోయాయి. ఎస్టేట్సుమాత్రం అట్లనే నిల్చివున్నవి. ఈ ఎస్టేట్సు దేశమంతా వ్యాపించివున్నవి. ఇవి, అప్పటి పరిపాలకులచే యివ్వబడ్డ గ్రాంటులుగానో, మొగల్ పరిపాలనలో, బ్రిటిష్ప్రభుత్వ ప్రారంభదశలో శిస్తువసూలుకు నిర్ణయించబడ్డవారి వారసులనిగనో వుంటున్నవి. వారి అసలువిధి రైతులనుండి శిస్తువసూలు చేసి, దానిలోకొంత నిర్ణీతభాగం ప్రభుత్వానికి చెల్లించడమే. దాని చరిత్రంతా పల్లెప్రాంతాలలో దౌర్జన్యాలతో కూడినదై, మన యిప్పటికాలానికి సమీపించునప్పటికి వారు కేవలం అధిపతులుగా, అట్టెంటే భూస్వాములుగా తయారయ్యారు. మన పల్లెటూరి జీవితంలో దురాశాపరులు, దౌర్జన్యవారులగు యీ భూస్వాముల వునికివల్ల వివిధ సమస్యలుత్పన్నమయ్యాయి. వారు విదేశీ హుకూమతుకు ఆప్తులుగావుంటూ, వ్యవసాయాభివృద్ధి నిరోధంలో తమ పలుకుబడి నుపయోగించిరి. అన్ని పర్మినెంటుగా సెటిల్డైన ప్రదేశాలలో వారు ప్రభుత్వానికి చెల్లించవలసినది నిర్ణీతమైన ఒకేమొత్తముగా వుండగా, వారు చెల్లించుకొనే శిస్తుమాత్రం తోచినవిధంగా పెంచివేశారు. వ్యవసాయంలో ఆదాయం చాలా కొద్ది. అదికూడా వీరిచే దోచుకోబడి, కటికపస్తు రైతుకు మిగల్చబడినది.

రైతుకు, ప్రభుత్వానికి మధ్యవుండే దళారీలను తొలగించుటకు కాంగ్రెస్ కృతనిశ్చయమైయుంది. రాష్ట్రాలలో అధికారంలోకి రావడంతోటే యీవాగ్దానాన్ని వెంటనే ఆచరణలోపెట్టమని కాంగ్రెస్ కార్యవర్గం ఆదేశించింది. ఈవిషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు సాధించినవాటిని క్లుప్తంగా సింహావలోకనం చేయడమే యీ వ్యాస వుద్దేశ్యం.

ఈసమస్యను రెండుభాగాలుగా చర్చిస్తాను. మొదటిది జమీన్ దారీల రద్దు విషయంలో వివిధ రాష్ట్రాల శాసనాలస్థితినిగూర్చి చర్చిస్తాను. తర్వాత గవర్నర్ జనరల్ ఆమోదంపొందిన శాసనాలలోని విషయాలను, కొన్ని రాష్ట్రాలలో ప్రసక్తిలోవున్న బిల్లులను పరిశీలిస్తాను.

దీనికి సంబంధించి మద్రాసు శాసనసభ మూడుశాసనాలను చేసింది. రాబోయే జమీన్ దారీ రద్దుశాసనాన్ని వంచించే వుద్దేశ్యంతో కొన్ని ఆస్తులను జమీన్ దార్లు అన్యాక్రాంతం చెయ్యకుండా నిరోధించేచట్టం వాటిలో మొదటిది. రెండవశాసనం- అన్ని ఎస్టేట్లలో ప్రస్తుతం అమలులోవున్న శిస్తులను, సమీపానగల రైత్వారీప్రాంత శిస్తులకు తగ్గించడం. దీనిని అమలుపరచుటలో కొద్దికాలపరిష్కారం జరిగిపోతున్నది. శిస్తు తగ్గు

—తరువాత 7 వ పేజీలో



నాగినేని వెంకయ్యగారు
ఆంధ్ర జమీన్ రైతు సంఘాధ్యక్షుడు.

"భారతదేశంలో ప్రథమంగా మనరాష్ట్రంలో జమీందారీ విధానం రద్దు 7 తేదీతో ప్రారంభం కావడం ముదావహం. కాని యినాందారీ పద్ధతి రద్దుకానిదే కేవలం దీనిచేతనే ఆంధ్రరైతాంగం తృప్తిపడజాలదు. త్వరలోనే యినాములన్నీ రద్దగుటకు సమగ్రకృషి జరుగవలసి యున్నది."

—నాగినేని.

కామినియా నూనె [రిజిష్టర్డు]

శిరోజములకు - మెదడుకు - అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.

❖

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును - తలను - మెదడును చల్లపరచి - వెంట్రుకల మొదళ్ళను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తి పరచును—



ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసును ఆనందము నొందుడు.

సువాసన నొసగుటయందు అసమానప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీ వాసనద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టుప్రక్కలనెల్ల ఘుమఘుమ మనోహరవాసనవెదజల్లును.

స్వచ్ఛమైన, అత్యుత్తమమైన సబ్బులు.

తయారు:- Anglo-Indian Drug & Chemical Co., BOMBAY, 2.

"మూర్కొనరు, కనరు, వినరు"

'మృత్యువు ఆసన్నమైనవారు దీపనిర్వాణ గంధమును మూర్కొనరు అరుంధతీనక్షత్రమును కనరు; మిత్రునిమాట వినరు'

1931 లో గొల్లపల్లె జమీందారుని హితోక్తులను వెంకటగిరివారు పెడచెవిబెట్టిరి.

"వెంకటగిరియందు జమీన్ రైతుసభల నిషేధించిన వార్తల చాల భయముతో చదివితిని. ఎంత దుర్బలోద్యమమునైనను అరికట్టదలచుచో దాని పరమఫలితములు తీవ్రతమముగా పరిగణింపగలవు. ఇక ఆయుద్యమములోపాల్గొని ప్రజాసహాయముతో వారి ఆశయముల మార్చ యత్నించుటే ఆచరణయోగ్యమార్గము. జమీందారులు యిచ్చిపుచ్చుకొనే విధానమును అవలంబించినచో దప్ప, తీవ్రచర్యలవలన ఇది సమకూడజాలదు. జమీందారులు ఏ కార్యమునకుగాని ముందు బాగుగ యోచించుట శ్రేయస్కరము. చరిత్రను వారు ప్రస్ఫుటముగ విలోకించవలయును. ప్రభుత్వమునకు సహాయకారిగానుండి అతి ప్రాచీనమైన యీ జమీందారీపద్ధతి క్రమేణా శిథిలమగుచుండుటను నేను గుర్తెరుంగకపోలేదు. ఇది ప్రాక్తన ధనికుల రాజ్యపద్ధతినుండి ఉద్భవించి తరువాతి శతాబ్దములలోరేగిన తుఫానుదెబ్బలకు ఓర్చి యిప్పటికికూడ నిలిచియున్నది. ప్రతిదేశమునందును ఇది క్షీణించుటను మనము గాంచుచున్నాము. ఆశ్చర్యకరముగ ఫ్రాన్సు, రష్యా, చైనాదేశములు జమీందారీపద్ధతిని నిర్మూలించినవి. భారతదేశము యీ మార్గమును త్రొక్కవచ్చును, త్రొక్కకపోవచ్చును. ఇదంతయు జమీందారులమీదనే ఆధారపడియున్నది. వారు బెదరించరాదు, వారలకోపమును రెచ్చగొట్టరాదు. త్వరపడుచో తమకుతామే తెచ్చుకొను వినాశనమునుగూర్చి యోచించమని నా సోదర జమీందారుల ప్రార్థించుచున్నాను. మన పెద్దలు స్థాపించిన యీ అవశిష్టభాగములను అనుచరుల సహాయ్యాకముచే కాపాడుకొనుచున్నాము. జమీందారులమధ్య రైతులమధ్య పూర్వము స్నేహపూర్ణ అన్యోన్య సంబంధములుండినవి. అందుచే జమీందారుకి ఆపదలందు గొప్ప సహాయమును రైతులు చేయుచుండిరి. దీనికి ప్రతిఫలముగా రైతు సమస్త కోర్కెలు తీర్చబడుచుండినవి. ఇప్పుడు జమీందారీపద్ధతిని నిలుపదలచుకొన్నచో మునుపటి సద్భావముల మరల నెలకొల్పవలయును. సమయమునకుతగినట్లు మనము మెలగవలయును. మన కష్టనిష్ఠురములను ప్రజాసంఘముల ఎదుటపెట్టి గాంధిమహాత్మునివంటి నాయకుల సహాయముతో అనుకూల పరిష్కారములనుపొంది మనలను మనసంతతిని వినాశమునుండి రక్షించుకొందము."

జమీందారీ రద్దుకృషి
గాంధీజీ ఆశీర్వాదము



గాంధీజీ వెంకటగిరికి 1933 సం॥లో విచ్చేసినపుడు జమీందారీ రద్దు విధానమునుగూర్చి ఇక్కడ జరుగుచున్న కృషి విషయమై నివేదింపబడినది.

జమీందారీ రద్దుకృషికి సంతోషిస్తూ ఆశీర్వదిస్తూ క్రిందులోని "శాసనరీత్యా" తొలిగించుట అనినపదానికిమాత్రం. ఆక్షేపించిరి. అంటే " జమీందారీవిధానము రద్దుచేయవలెను " అనివుంటేనే చాలునని ఆయన అభిప్రాయము.

చూచారా గాంధీజీ ఎంత తీవ్రవాదో! ఆయన్ను మితవాది అంటారు కొందరు ఆర్భాటపు అతివాదులు ఆచరణమితవాదులు!

కావున మన జమీందారీ రద్దుకృషి ఆనాడే గాంధీజీ ఆశీర్వాదం పొందినదనేదిగూడా చరిత్రకారులు మరువలేదుసుమా!

"మాకొద్దు జమీందార్లపొందు"

ఈగేయం 1931 సం॥లో రచింపబడినది నెల్లూరులో ముద్రించేదికే- కనపడలేదు. మద్రాసులో పావికీలవారి నాళ్ళియ స్తే వారి గూడా జంకినారు జిల్లాబోర్డుఅధ్యక్షులుఅనారు జమీందార్లుగా వున్నందున తమపాల్యప్రసక్తి కాలకు వెల్పతగులుతుందనే భయంతో తర్వాత వారిసిఫారసుతో చందిక్రాపెస్సులో ముద్రింపబడినది. ఆనాడు యీగేయం జమీందారీ ప్రదేశాల్లో మారుమ్రోగిపోయింది. రావణసంహారానికి ముందెన్నడో వానరబలగం తయారైనట్లు జమీందారీ రద్దుకు ముందు 18 సం॥ లనాడే వాఙ్మయంగూడాతయారైంది. ఇదంతా దైవనిర్ణయంగాని వేరుగాదు

—సంపాదకుడు.

పంటపోయినగాని - పన్నులుపిడువక - 'రెంటుసూట్ల'ను తేసుతారు
ఆవెంట జప్తి జేసుతారు.
యేజంటును ఉసికొల్పుతారు.
వారి - తంటతీరిపోను. పెంటబ్రతుకాయను ॥మా॥
చెఱువులుతెగెనందు - చెప్పకుండెమాదు - మొరలెపెడతెపిలెట్టు
తారు - కంపు కాటకాలన చూడరారు.
శిస్తు - తరువుబెట్టిగుంజుతారు.
పీరి - కటకుపాలనవేగ - కడదొంగుమోదేవ ॥మా॥
ఎకరాకు 'వెల్పడి' - యెన్నాళ్లు బ్రికిరేము - సకలము గుంజేసినారు.
మమ్ము - వికలాంగులను జేసినారు.
కొంపలకట గుల్లజేసినారు.
యికమాకు దిక్కేవరు - యీబాధపడలేము. ॥మా॥
పన్నులబారము - పడలేముమాతంగ్రి - కన్నులనీరొలుకుతాయి.
మా - కష్టాలువేనవేలోయి.
చెపితే - వినసహించగలేరోయి.
సర్కార్ గ్రామాలకైన - సాగిపోతముగాని. ॥మా॥

★ కొరవ 8 పేజీలో

వెంకటగిరిలో ఉద్యమ ప్రారంభం
దీని నాయకుడు ఆచార్య రంగా

ప్రథమ జమీన్ రైతు మహాసభ 1931 ఆగస్టు 8, 9 తేదులలో వెంకటగిరిలో జరుప ఏర్పాట్లు జరిగినవి.

సభాస్థలం, కటికనేని సోదరుల తోటలో. ఆనాడు స్థలం మాత్రం ఎవడిస్తాడు? పందిలికి తాటాకు ఎట్లాసంపాదించడం? ఏచెట్టును ముట్టుకున్నా అది రాజాగారిదనేవాదం. అందువల్ల ఆ పందిలికి పట్టిన తాటాకంతా 35 మైళ్లు మునులోలు నుండి చిట్టమూరు వెంకటసుబ్బారెడ్డి గారి సాయంతో కటికనేని సోదరులన్న లో తీసుకరావలసివచ్చింది. అన్ని పరికరాలు అట్లే.

8 తేది వచ్చింది. మారుమూలలనుండిగూడా వేనవేలు ప్రజాసమూహం. జేలయీనిసట్లుంది. నాయకులంతా దిగారు. సత్యమూర్తి, గంపలగూడెంకుమారరాజా, ఆచార్య రంగా, కాశీనాథుని నాగేశ్వరరావు, విశ్వనాథదాసు మహాశయా, రబ్బాప్రగడ మండేశ్వరశర్మ, గద్దె రంగయ్య నాయుడు, మున్నగు ప్రముఖులంతా వచ్చారు.

144 సె. ప్రయోగం

సూదూరు సబ్‌కలెక్టరు ఉన్నతర్ వెంకటగిరి మకాం. రాజాగారి గుత్తాలకు గడ్డి దెచ్చేవరైరా 60 మంది రాడీమూకలచేతికి కర్రలిచ్చి వీధిలోనిల బెట్టి సబ్‌కలెక్టరుకు చూపెట్టారు. అపిచ్చిదోరకీని ఆధారంతో 144 సె. ప్రయోగించి మహాసభ ఆపివేయమన్నాడు. 5,6 వేలమంది రైతాంగాన్ని 60 మంది అరవమూలలు కొడతారట. కావున సభ ఆపివేయవలెనట. "మాపిల్లవాడు పోకిరి మీపిల్లవాడినెత్తిన కంపకొట్టు కొమ్మ" న్నట్లున్నది.

144 సె. ధిక్కారము

ఆ పథ్థామండపమంతా పోలీసులు ఆక్రమించుకున్నారు. ఇక అక్కడ సభజరుప వీలులేదు.

కటికనేనిసోదరుల యింటిఆవరణం పెద్దది. 8-9-31 రాత్రి అక్కడ తలుపులన్నీ బిగించి మహాసభ జరిపారు. గుడ్డికళ్ళాక పోలీసు మేలుకొనేవుందిగాని దానికి ఏమీ తెలియదు. మరసటి రోజు హిందూపత్రికలో పెద్దఅక్షరాలతో సభాకార్యక్రమం ప్రచురణయ్యేటప్పటికీ అధికారవర్గమంతా ధద్దరిల్లిపోయింది. పెద్దఅధికారులు, చిన్నఅధికారులు కలబలుపడ్డన్నారు. జిల్లాకలెక్టరునడక్కుండానే దివాణపు కోడిఫలావుతిని సబ్‌కలెక్టరుచేసిన తెక్కుపనియిది. గప్‌చిప్. దొంగకు తేలుగుట్టినట్లు నోరుమూసుకున్నారు.

జమీందారీరద్దు తీర్మానం

ఆమహాసభలో జమీందారీరద్దు తీర్మానాన్ని ఆచార్య రంగాగారు ప్రవేశపెట్టారు. ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించబడింది. కాని అవి సత్యాగ్రహదినాలు. నాయకులు గూడాదద్దరిల్లిపోతున్నారు. చివరకుపోలీసుకళ్లు కప్పిపెట్టడానికి రాతివిధానంగా "శాసనరీత్యా జమీందారీ విధానము రద్దుచేయవలెను" అనే తీర్మానం ప్యాసైంది.

ఇదే ఆంధ్రదేశంలో-కాదు, మనరాష్ట్రంలో జమీందారీవిధాన రద్దుకృషికి ప్రారంభదినం. అప్పుడే నెల్లూరుజిల్లా జమీన్‌రైతు సంఘ క్రమంలోగూడా దీన్ని చేర్చబడినది.

కావున మద్రాసురాష్ట్రంలో జమీందారీరద్దు కృషి 8-9-31 తేది వెంకటగిరిలో ప్రారంభమైనది ఆసేవిషయాన్ని చరిత్రకారులు సువర్ణాక్షరములతో లిఖించకమానరు.

~ ధాతువృద్ధికి ~

★ ఆనంద రసాయనము
★ సీసా 1-కి రు 5-0-0 లు
సి- ఆర్- గోపాల్ బ్రదర్సు.
బ్రింకుకోడ్డు—నెల్లూరు

పాత్రునిగారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,
11, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-
కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల - తూర్పువీధి.
తిరుచునాపల్లి బ్రాంచి: 16, పుగళియూడిశ్వరవీధి - తెప్పకుళం. P.O.
— అన్ని మందులషాపులలోను దొరుకును —

నేషనల్‌లాడ్జి - నెల్లూరు
★
ఆధునిక పరికర శోభితమైన అతిథిగృహము. భోజన ఫలహార, నివాసాది అన్నిసౌకర్యము కలది
గొప్పవారంతా మా అతిథులు కావడమే
మా ఆధిక్యతకు నిదర్శనము
రుపేట మొదలు మహాజనులకు అందుబాటుగా వుంది.
శ్రీ. వి. రమణారెడ్డి – ప్రొప్రయిటరు

పెళ్లికట్నములు రు 25 లు

దేవులపల్లి శ్రీ మాదమాల వేమారెడ్డిగారి కుమార్తె వరసమ్మను గాల్పూరు దగ్గర రంగపరెడ్డి గారి కుమారులు అయ్యలరెడ్డి గారికిచ్చి 4 తేదిని గాల్పూరులో జరిపిన వివాహసందర్భమున జమీన్ రైతుకు వధువు పక్షమున రు 10 లు, వరునిపక్షమున రు 5 లు కట్నమిచ్చిరి.

★

కుండాం శ్రీ ఎద్దుల పిచ్చిరెడ్డిగారు తమకుమారుడు రాజారెడ్డికి తోపాటి రత్నమ్మగారినిచ్చిన్ని, రెండో కుమారుడు చిన రాజారెడ్డికి తోపాటి సరోజనమ్మ నిచ్చిన్ని 1 తేదిని కుండాంలో జరిపిన వివాహసందర్భమున జమీన్ రైతుకు వరుల పక్షమున రు 10 లు కట్నమిచ్చిరి.

వధూవరులకు మా ఆశీర్వాదములు.

నెల్లూరు వెంకట్రామానాయుడు
పత్రికాధికారి.

జమీన్ రైతు

విరోధి భాద్రపద పౌర్ణమి
7—9—1949 :: బుధవారం

విమోచన దినం

☆

మన రాష్ట్రంలో సెప్టెంబరు 7 తేది జమీందారీ విమోచనదినం. జమీందారీ రద్దుకానునం భారతదేశంలో ప్రథమతః ఈ తేదీన యిక్కడనే అమలు జరుగుచున్నది. ఈ రాష్ట్రంలో ముఖ్యమైన విజయనగరం - వెంకటగిరి - బొబ్బిలి - పిఠాపురం - రామనాడ్ - శివగంగ - చల్లపల్లి - మునగాల మున్నగు జమీందారీలు మొదటిజట్టుగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నది. ఈసం వత్సరాంతంలోగా రెండవజట్టుగా మిక్కిన ఎస్టేట్లన్నీ గూడ ప్రభుత్వవశమగును —

ఇక పర్వే, సెటిల్ మెంటు, రైతులహక్కు నిర్ణయాలు, శిస్తుఏర్పాట్లు మొదలగు కార్యక్రమమంతయు వరుసగా జరిగిపోవును —

147 సంవత్సరాలుగా జమీందారులుచేసిన దుష్కార్యాలు - దుండగాలు - అక్రమాలు - అన్యాయాలు లక్షలు, కోట్లు, అర్బుదాలు. నీతినియమాలు వదలారు, స్త్రీలనుచెరిచినారు, ఆస్తుల ఆక్రమించారు, సంసారాల కుంగదీశారు, భూపారం మంటగలిపారు, జాతీయసంపదగు జలాశయాలం మున్నగువాటిని ధ్వంసపరచారు. ఒకమూల ఆర్థికదురవస్థ — మరొకమూల సాంఘికదుస్థితి - వేరొకమూల విద్యావిహీనత రైతుజాతిని హీనపరచినవి; ఆహారకొరతకు దారితీసినది—

అట్టి దుశ్చర్యాలబద్ధమైన జమీందారీ విధానం యీశ్వరానుగ్రహమున అంతరించి పోతోతున్నది. ఈపుణ్యదినమున జమీందారీ రద్దునినాదాన్ని లేవదీసిన రంగాగారిని, జమీందారీ విచారణ ప్రారంభించి ప్రభుత్వంలోగూడా ఒక అలజడిని పుట్టించిన ప్రకాశంపంతులను, రద్దుశాసనాన్ని సృష్టించి, కష్టపడి, ఘోరాతిఘోరంగా పోరాడి, యిక్కడ విజయాన్ని సాధించుటేగాక, గవర్నరుజనరలు అనుమతి లభించుటకుగూడ శక్తికొలది కృషిచేసి ఉత్తీర్ణులైన శ్రీ వెంకట్రామయ్యగారిని అభినందించకవుండజాలము. వీరికి జమీన్ రైతులు శాశ్వతముగా కృతజ్ఞులైవుండగలరు—

ప్రపంచంలో అనేక లోపాలుండుగాక. ప్రధానమైనది జమీందారీవిధానము రద్దయి రైతువారీపద్ధతిగా మారిపోతున్నది. కాని కేవి పెక్షణ పాత బకాయిల విషయంలో రైతులలో పెద్ద అలజడి లేకుండా కలదు. వరసగా వెనకటి 4 ఫసలీలలో క్షామాన్నమభవించిన రైతులు గత 2 సంవత్సరాల శిస్తు లెట్లా చెల్లించగలరు? అది చెల్లిస్తే పేగాని పాత బకాయిలన్నీ రద్దు కాజాలవు. కావున యీ విషయంలో రెవిన్యూమంత్రి ఆ స్థితిని పరిశీలించి పైనాలా అయినా రక్షణ యివ్వకపోతే వంతో మందికి బదులు దుఃఖాన్ని అనుభవించవలసి వస్తుంది. నెల్లూరుకు దక్షిణ ప్రదేశమంతా గత 4 సంవత్సరాలుగా దుర్భిక్షమనుభవించిన విషయం గమనార్హము.

మరొకచిక్కు — వెంకటగిరి ఉద్యమానికి ఏది ముఖ్యమో ఆ కొండల విషయము యింకా పరిష్కారము తీరకపోగా పైపెచ్చు రుక్కుల బాధగా గూడా ఏర్పడుచున్నది. ఈరద్దుతో అడవుల విషయంలో ప్రభుత్వపు ఫారెస్టుచట్టం అమలు జరుగబోతుంది. దాన్తో వెంకటగిరి రైతాంగ పశువులకు మేతకలుగి కొనుకుంటువి. కావున ప్రభుత్వం వెంటనే పశుగ్రాస విషయంలో ఫారెస్టుచట్టమును సడలించవలసి వుంటుంది. ఈవిషయంలో వెంకటగిరి రైతులు అహరహం అంకితభావంతో విజయాన్ని సాధింతురుగాక.

మరొకకొరత — యీ రాష్ట్రంలో జమీందారీలు రద్దగుచున్నవేగాని యినాంగ్రామాల విషయములో గొప్ప అడ్డు ఏర్పడినది. వాటిమీద వానికి యీరాష్ట్ర పరిస్థితులు తెలియని కాంగ్రెస్ హైకమాండువారు అడ్డుపడ్డారు. ఆ కారణంతో 1936 సం॥ బొబ్బిలిరాజా తెచ్చిన యినాముల సవరణ చట్టరీత్యా ఏర్పడ్డ యినాముగ్రామాలన్నీ రద్దుగాక నిలిచిపోగలవు. అంతకుముందే ఎస్టేట్లుగా పరిణమించే యినాములుమాత్రం రద్దయిపోగలవు. అది అయినా సెటిల్ మెంటుఆఫీసరు తీర్మానించి, అపీలులో ట్రిబ్యూనలు పరిష్కరించినపుడుగాని రద్దుకాజాలవు.

1936 సం॥న యినాముల విషయమైనకూడా తిగి సత్వర జరుగవలసియున్నది. దీనికి శాసనసభలో చాలామంది సైంధవులున్నారు. వారు కాలముయొక్క వేగమును గుర్తింపలేకపోవుట విచారకరము. కాంగ్రెస్ అధిష్టాన దేవతలును, ప్రభుత్వవర్గమును యీవిషయంలో తిగినకృషి వెంటనే సాగింతురుగాక యని కోరుచూ యీ జమీందారీవిమోచన దినమునాడు ఏత త్కృషికి కారణభూతులైన అందరిని అభినందిస్తూ, భగవంతునికి నమస్కరిస్తున్నాము.

వెంకటగిరి ఎస్టేటు ప్రభుత్వ స్వాధీనం

●

ప్రభుత్వంచే మేనేజరుగా నియోగింపబడిన పొన్నుస్వామిపిళ్లైగారు 5 తేది నెల్లూరుకు వచ్చి ఆ సాయంత్రమే వెంకటగిరికి వెళ్ళిరి.

6 తేది జిల్లాకలెక్టరు, పోలీసు రిజర్వు వెంకటగిరికి పోయిరి.

ఎస్టేటువారు స్వాధీనం చేయనిచో బలవంతంగానైనా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవలసినట్లు ప్రభుత్వ ఉత్తరువట. అందువల్లనే పోలీసు రిజర్వుగూడ పోయినది. క్రింది అధికారులను ఎవరెవరిని నియమించునది యింకా తెలియలేదు.

జలాశయములు మున్నగునవి అభివృద్ధి చేయుటకు ఏర్పరచిన వుద్యోగికూడా మేనేజరుతో వెంటగిరికి వెళ్ళినాడు.

చిన్నచిన్న ఉద్యోగాలకు యిప్పుడున్న వారినే తాత్కాలికరీతిగా నియమించవచ్చు, అనుభవజ్ఞులగుటవలన. కాని వారు లంచాలతో పుట్టినవారనేకే మాయాక్షేపణ—

ఎస్టేట్లవివరాలు

ఎస్టేటు	ఆదాయం	పేష్కస్
1. విజయనగరం	రు 24 లక్షలు	రు 4,66,464
2. పిఠాపురం	,, 8,02,721	,, 2,31,438
3. బొబ్బిలి	,, 8,33,000	,, 83,442
4. కపిలేశ్వరపురం	,, 75,335	,, 8,528
5. కేసనకుర్రు	,, 34,340	,, 11,311
6. వెంకటగిరి	,, 14,46,222	,, 2,68,711
7. చల్లపల్లి	,, 2,90,953	,, 78,791
8. మునగాల	,, 1,20,000	
9. రామనాడ్	,, 13,10,175	,, 2,87,053
10. శివగంగ	,, 11,37,146	,, 2,63,057

---

9 తేది పత్రికలేదు

జమీన్‌దారీ రద్దుసందర్భ యీరోజు పత్రికటిమ్మన్నందున, 9-9-49 న మామూలుగా వెలువడవలసిన సంచిక వెలువడదు.

—మేనేజరు



బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు
యం. యల్. యే.

19-10-1929 లో నెల్లూరుజిల్లా జమీన్ రైతు సంఘస్థాపకులలో ముఖ్యులు. ఆదిమొదలు చాలాకాలం అధ్యక్షులుగా, తర్వాత కమిటి సభ్యులుగా నుంటూ, జమీందారుని దరుశోపాయాలకు లొంగక ధైర్యంగా నిలబడియున్నవారు. వీరు 1937 లో శాసనసభకు సర్వాధికారాలుకల జమీందారు తమ్మునితో పోటీచేసి 13 వేల మెజారిటీతో గెలుపొంది ఆదిమొదలు జమీన్‌దారీ సమస్యలపట్ల అత్యంత శ్రద్ధాభక్తులతో నిరంతరం పాటుబడుచున్న సభ్యుడు. మొన్నటి జమీన్‌దారీరద్దుబిల్లు సందర్భంలో రైతులకు అనుకూలంగా యెంతో కృషిచేసిరి. సెలక్టుకమిటి సభ్యుడుగా తీవ్రంగా పోట్లాడిన రైతుబాంధవుడు. నేడు జమీన్ రైతు పత్రిక ట్రస్టుబోర్డు అధ్యక్షుడుగాకూడానున్నారు. ఈజమీన్‌దారీ రద్దుకృషిలో వీరిసేవ మరువరానిది.


"రైతుబలమే మీబలము"

జమీన్‌దారీరద్దు ఉద్యమానికి పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఆశీస్సు



1931లో ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శిగావున్న శ్రీ బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు ఎస్టేట్ల్ కష్టాలలోని లోపములను, జమీన్‌దారుల దుర్మార్గాలను వివరిస్తూ పండిట్ జవహర్లాల్ నెహ్రూగారికి ఒకజాబువ్రాయుగా, రైతుసంఘాల నిర్మాణాన్నిగూర్చి సలహాలిస్తూ నెహ్రూగారు ఈక్రింది జవాబిచ్చిరి:—

"మీ సభాతీర్మానములతో పంపిన మీ లేఖకు వందనములు. ఈ సభనుగూర్చి యింతకు ముందే వినియున్నాను. సభలు జరపవద్దని ఆజ్ఞను భిన్నముగా మీరు సభలు జరిపించుట నాకు చాలాసంతోషము. నా సర్వవిధములైన సానుభూతి మీపట్లగలదు. రైతుబలముమీదనే మీబలము ఆధారపడియున్నదని మీరు తెలుసుకోవలయును. మీ శక్తికొలది ప్రయత్నించి రైతుసంఘముస్థాపించి వాటిని కాంగ్రెస్‌తో కలుపవలెను. మా సంయుక్తరాష్ట్రములలో నేనిట్లే గావించితిమి. నేడు మా కృషికుల సమితికంటే ఎక్కడను శక్తివంతమైనది లేదని అనుకున్నారు."



రాయల్ ధాతుపుష్టి మాత్రలు

అకాలములో నంభవించు మనలితనమును తొలగించి యౌవనమొసంగుటలో శ్రేష్ఠమైనవి వారంరోజులకే వీర్యవృద్ధిచేకూర్చును

★

ఔషధము గుణము -

గుండెకుబలంనిచ్చి జ్ఞాపకశక్తివృద్ధిచేయును. అధికోష్ణమును, మలబద్ధకమును తొలగించి, వీర్యమునుగట్టిపరచి, నరములకు మంచి పటుత్వము నిచ్చును. లింగము సోలియుండుట, శుక్లనష్టము, స్వప్నస్ఖలనము, సంభోగానంతరము బడలికను పారద్రోలును.

14 మాత్రల సీసా
వెల రు 2—8—0

★

శ్రీ కృష్ణా ఫార్మసీ,
[వినాయకసినిమాకు ఉత్తరంప్రక్క]
ట్రంకురోడ్డు – నెల్లూరు.
మహమ్మద్ అబ్దుల్ రజాక్ జప్రి
21/136, జండావీధి – నెల్లూరు.



శ్రీ ప్రకాశం పంతులు

1937 సం॥ కాంగ్రెసు మంత్రివర్గంలో రెవిన్యూమంత్రిగావుండి జమీందారీ విషయాల విచారణకు ఒక కమిటీని నియమింపజేసి, తానధ్యక్షుడుగావుండి రాష్ట్రమంతా తిరిగి విచారణజేసి పర్మనెంటు సెటిల్‌మెంటు రయ్యతువారీలకు మాత్ర భాష్యాన్ని వెలువరించి, భూమిహక్కు రైతుదేనని, 1802 సం॥రం నాటి శిస్తులకంటే హెచ్చుం చేహక్కు జమీందారుకులేదని తమ నివేదికలో ధృవపరచి 18 పర్వాల జమీందారీ విధాన పుట్టు పూర్వోత్తర భారతాన్ని రచించి, తమ నివేదికను శాసనసభా మోదాన్ని పొంది—తర్వాత 1946 లో తిరుగా తాము ప్రధానిగా వచ్చినప్పుడు తమ నివేదికలోని విషయాల ననుసరించి రైతులకు అనుకూలంగా ల్యాండు రెవిన్యూ బిల్లులను వెలువరించిన మహానాయకుడు. వీరి 18 పర్వాల భారతం శాశ్వత జమీందారీ చరిత్రగా వుండగలదు.

ఈ ఉద్యమాన్ని జయప్రదంగావించిన వీరులకు వినమ్రులై మ్రొక్కండి

నెల్లూరుజిల్లా జమీన్‌రైతుసంఘ మాజీ అధ్యక్షులు శ్రీ గుజ్జనపూడి వెంకటసుబ్బానాయుడుగారి ప్రకటన చేస్తున్నారు.

జమీన్‌రైతు మహాశయులారా! 7-9-1949 తేదీతో జమీన్ బ్రహ్మరాక్షసి వదలిపోతున్నది. మహామంత్రి కుడు శ్రీయుత గోగినేని రంగానాయకులగారి సంకల్పమువల్లనున్నూ, కృషివలన మన జమీన్‌రైతు పత్రికాధిపతి నెల్లూరు వెంకట్రామానాయుడుగారి కృషివల్లను, 1931 సం॥రం సెప్టెంబరునెల తే 8 ది వెంకటగిరిలో శ్రీయుతులు కటికనేని సోదరుల సహాయసంపత్తివల్ల ఉద్యమం ప్రారంభించిరి. మహాత్మాగాంధీగారి ఆశీర్వచనముతో బలపడి, క్రమక్రమంబు మహావృక్షంబునకు సెంత అను ఆరోగ్యవంతమై మహావృక్షమై అనలకొనలతో హిందూదేశము యావత్తు వ్యాపించి యున్నన్నియుదుములు పడినను యెట్టకేలకు మద్రాసు రాష్ట్రముకుమాత్రం మనజమీన్ రైతు శ్రేయోభిలాషి శ్రీయుత మాజీ రెవిన్యూమంత్రి కళా వెంకటారావుగారి నిరంతర నిర్విరామంలేని కృషి వలన రద్దుబిల్లు ప్యాసుకాబడి వారిచేతనే జమీన్ రైతు కష్టనివారణగోయం పాదపడినది. ఆ ఉద్యమమునకు సర్వస్వము ఒడ్డి కష్టనిష్ఠురము కొద్ది జమీందారీ పోష్యకమునకు బలియై చితికిపోయిన కుటుంబములు యెన్నియోకలవు. అటువంటి త్యాగధనులను ప్రత్యేకించి వ్రాయుటకు యిప్పట్లో చోటుచాలదు. వారినిగురించి మున్ముందు జమీన్‌రైతు చరిత్రలో వ్రాసి ప్రకటించబడును. ఆ పుస్తక సమగ్రముగా చదివి సంతోషించగలరు. మహామంత్రినేత్రకున్నూ కృషీవలునకున్నూ సహాయ సంపత్తినిచ్చి కష్టించి ఈవుద్యమం జయప్రదముగానించిన ధీరోధాత్తులగు మహావీరులకు మనమేకాదు, మనపుత్రపౌత్రులముసహా యెన్నిజన్మములకైనను వారి ఋణము తీర్చజాలముగాన మనవంశపారం పర్యంతరం ఆచంద్రార్కరముగా ప్రతిసంవత్సరం సెప్టెంబరునెల 7 తేదీ జమీన్‌దారీ పిశాచబాధా విమోచనదినముగా భావించి ప్రతిగ్రామము పల్లె పల్లెలందును పర్వదినముగా భావించి ఆరోజు వారినిస్మరించి వినమ్రులమై మ్రొక్కి భక్తిశ్రద్ధలతో పూజించి కొంతవరకు చరితార్థుల మర్యాదముగాకయని విన్నవించుకొను చున్నాను. ఎల్లరుతప్పక ఆచరింతురని విశ్వసించు చున్నాను.



శ్రీ గుజ్జనపూడి వెంకటసుబ్బానాయుడు

తీవ్రంగా కృషిచేసి దాన్ని సాధించ గలిగినప్పుడే మన ఉద్యమాశ్రేయం పరిపూర్ణత పొందినట్లు భావించగలము. మరిన్ని యినాంసర్వీసెటిల్‌మెంటు జరగవలసిన అవసరంవున్నది. రైతుసంఘాలు తీవ్రంగా కృషిచేసి రైతు హక్కులు, శిస్తు నిర్ణయాలు చేసుకోవలసి యున్నది.

నెల్లూరు జిల్లా జమీన్‌రైతు సంఘం	పేరారెడ్డి అధ్యక్షులు మహానంద కార్యదర్శి

నెల్లూరుజిల్లా జమీన్‌రైతు సంఘ అధ్యక్ష కార్యదర్శులు



బద్దెపూడి పేరారెడ్డిగారు



రావిపాటి మహానందగారు

జమీందారీరద్దు విషయంలో మరువరాని వ్యక్తులు

విశ్వనాథదాస్ మహాశయా:— వీరు నెమలి మహారాజుకు శాసనసభ్యులుగాను, తర్వాత ఒరిస్సా ప్రధానిగాను వున్న వ్యక్తి. ఈ రాష్ట్రంలో ప్రథమంలో జమీందారీఉద్యమాన్ని లేవదీసినవారు. ప్రథమంలో పర్లాకిమిడిలో ఒక సమావేశం జరిపితే వీరిని ఎస్టేటు కౌడిలు తరుము కొనగా స్టేషనులో తలదాచుకొన్న యోధుడు.

••• ••• •••

దెబ్బాప్రగడ మందేశ్వరశర్మగారు:— ఆంధ్ర జమీందారీ ఉద్యమంలో ప్రధానకారణకర్త. వీరు చాలదినములు యీవుద్యమంలో పనిచేసిరి. ప్రస్తుతం అణగారిన జాతుల విషయంలో అనన్యంగా పనిచేస్తున్నారు.

••• ••• •••

కటికనేని సోదరులు:— వీరులేకపోతే వెంకటగిరి తాలూకాలో జమీందారీవుద్యమమే లేదు. జమీందారుతో డీకొని వెంకటగిరిటవున్‌లో యీ వుద్యమానికి కేంద్రానిచ్చి ఆశ్రయమిచ్చి, కలసి పనిచేసినవారు. జమీందారీ వుద్యమ చరిత్రలో వీరిని మరచిపోవుటకు వీలులేదు.

••• ••• •••

యాకసిరి చెల్లమ్మ:— 1938 సం॥ము మార్చి 20, 22 తేదీల్లో పోలీసు మద్దతుతో వచ్చిన ఎస్టేటువారికి, రైతులకూ, పశువులను మళ్ళగొట్టుటలో జరిగినయుద్ధంలో యీమెపాత్ర ప్రధానమైనది. ఈమెచరిత్ర వింటే బొబ్బిలి యుద్ధంలో చేరి రామక్క ఉదంతం జ్ఞప్తికివస్తుంది. పురుషులవంతా పోలీసులఅడ్డగించి పశువులను నాడ్డికితోలుచున్నప్పుడు ఊళ్ళోని స్త్రీలనందరిని కట్టుకట్టి చేదనీళ్ళు, చీపురుకట్టలూ, చెప్పులతో బయలుదేరి తమతమ ఒడులనిండా మిరప్పొడిని నింపుకొని పశువులనడ్డగించి అడ్డమువచ్చిన దుండగులకంతా మిరప్పొడి కళ్ళలోనకొట్టి చెప్పులూ, చీపురుకట్టలతో కొట్టిన కథకు యీమె నాయకురాలుగావుండి పశువులను వెనక్కు మరలించినది. అప్పుడీమె నవమాసములగర్భిణిగా వుండినది. ఎస్టేటు సిపాయిఒకడు ఈమె కడుపు మీద మోకాలుతో పొడవగా పడిపోయినది. ఆ మెను తక్షణం వెంకటగిరి ఆస్పత్రికిచేర్చగా ఆడబిడ్డను సుఖంగా ప్రసవించినది. ఈ క్షాత్రవనిత పెట్లూరి గోవిందరెడ్డిగారి సోదరిమణి. ఈమె చరిత్ర జమీందారీ ఉద్యమంలో మరువరానిది.

••• ••• •••

వెన్నెలగంటి రాఘవయ్య: వీరు 1931 వెంకటగిరి ఉద్యమంలో రాత్రిపగలూ పనిచేసిన వ్యక్తి. విపుల చరిత్ర వ్రాయునప్పుడు వీరిని గూర్చిన వివరమంతా తెలుపవలసియున్నది.

••• ••• •••

కాసరం చెంచురెడ్డి:— వెంకటగిరి ఉద్యమంలో తలదూర్చి లోపలవుండి అమితంగా పనిచేసిన వ్యక్తి. అవసరమైన ధనాన్ని చేకూర్చి ఎప్పటికప్పుడు అందివ్వడంలో వీరు చేసిన అనన్యసేవ చిరస్మరణీయమైనది. ఈమధ్య వీరు పక్షవాతముచే మరణించిరని తెలుపుటకు చాలా విచారిస్తున్నాము.

••• ••• •••

చుంచి విశ్వనాథంగారు:- వీరు హిందూపత్రికా విలేఖరులు. వెంకటగిరి ఉద్యమ ప్రాధాన్యాన్ని, నాటి చరిత్రనూ వీరు హిందూపత్రిక ద్వారా లోకమునకు వెలుకపరచిరి. ఆ దినాల్లో కావలి రైతు మహాసభకు అధ్యక్షత వహించినారు. వి. ఆర్. రెడ్డిగారు ఛలోక్తిగా “పత్రికల్లో వెంకటగిరి విషయంగానీ వర్క్యమూర్తి ఉపన్యాసంగానీ లేని దినమేలేదు” అని పలికిన మదువు యిందుకు తార్కాణం. ఈ విశ్వనాథము, లంకా సుందరం, వెన్నెలగంటి రాఘవయ్య ఒకనాడు వడ్లమోపూరికిపోగా ఎస్టేటు ఉద్యోగుల ప్రోత్సాహంతో యీ ముగ్గురిని అరెస్టుకూడా చేసిరి. (తర్వాత వదలిపెట్టినారు లెండి.) ఈ నాడు రద్దు శాసనంకంటె ఆనాడు హిందూపత్రిక జమీందారులకు పెద్దపులివలె కనబడేది.

••• ••• •••

ఇంకా ఈ వుద్యమంలో పనిచేసిన వ్యక్తులు వెంకటగిరిలోనేగాక అన్ని ఎస్టేట్లలోనూ విశేషముగా కలరు మందసా ఎస్టేటులో అత్యాచారాలకు గురియై స్వర్గాన్ని అధిరోహించిన వీరగున్నమ్మ, అకాల మరణాన్నందిన శ్యాంబాబు మున్నగు ఎందరో ఈ వుద్యమంలో ఎక్కువ పనిజేసిరి. ఈ ఉద్యమచరిత్ర వ్రాయునపుడు వీరు విస్మరించబడరు.

ఇల్లలుకగానే పండుగగాదు

జమీన్ రైతులకు 7 తేది పర్వదినం ఇల్లలుకగానే పండుగగాదు. వెంకటగిరి ఉద్యమానికి ఏది మూలకారణమో ఆ కంచల విషయం మాత్రం అట్లనేయున్నది. మనం



బొమ్మకా పిచ్చిరెడ్డిగారు

ఎం. ఏ. బి. యల్

వీరు జమీన్‌రైతుపత్రికకు ప్రథమ ప్రధాన సంపాదకులుగా వుండిరి.

వీరితాలూకా 50 యకరముల మాగాణి వెంకటగిరి దుష్పాలనక్రింద భస్మమైనది.

వీరిప్పుడు నెల్లూరు మునిసిపల్ కమీషనరుగా వున్నారు.

ఒంగోలు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 141 of 48

సంపా శేషమ్మ ... —వాది.
సాదియూరం వెంకటసుబ్బయ్య మొ॥ శిష్యగైరాలు
—ప్రతివాదులు.

యీ కేసులో 1.టో ప్రతివాదిమీద కావలసిన ఆర్డరుకారంటుమీద ఆక్షేపణ నోటీసు జారీ అయివుండినందున కోర్టువారు కేసు వుల్లికేషన్ నిమిత్తం తే 15—9—49 దీ వాయిదా వేసినారు. గనుక ఆరోజు వుదయం 10 గంటకు కోర్టువారికి ఆక్షేపణ తెలుపుకోవలసినది. లేనియెడల మీ మీదను ఏకపక్ష తీర్మానించబడునని తెలుసు కోవలసినది.

పి. యం. సుబ్రహ్మణ్యంపంతులు,
వాదివకీలు.

బాపట్ల డి॥ ము॥ కోర్టులో
O. S. 282 of 36 E. P. 373 of 49

గూడ్లగడ్డ శేషమ్మ ... —D.H.
మువ్వా అంకమ్మవగైరాలు ... —J.D.S.

గుంటూరు జి॥ బాపట్ల సబ్ రి॥ లో చేరిన, చెన్నుగ్రామంలోని ప్రతివాదులుతాలూకు వేలం వేయవలసిన స్థిరాస్తివివరం: (1) డి॥ నెం. 180 దిని 48—10—0 ల శిస్తుగల ను 4—68 ట్లుమాగాణి.

—వేలంవాయిదా 3—10—49 దీ.
వెంపల్లాడి నారాయణరావు,
డి॥ హో॥ తరఫు అడ్వకేట్.

50 సం॥లుగా లోక ప్రఖ్యాతిచెందిన
కామజ్యోతవటి
ఇది ధాతుక్షీణత, హస్తక్రియ, శీఘ్రపతనము మొదలగువానిని తొలగించి శుద్ధవీర్యమును పుట్టించి వృద్ధిచేయును. దాంపత్యజీవితమందు సుఖమొందుటకు శ్రేష్ఠమైనది. వెల రు2—8—0
కామ స్తంభన
రతికేళియందు పాటలేని ఆనందమిచ్చును. వీర్యమును స్తంభింపచేయుటకు శ్రేష్ఠమైనది. అశక్తులయిన యువకులకు, వృద్ధులకు, వుత్సాహమిచ్చును. వెల రు 2—8—0
* మదనమంజరి ఫార్మసీ
184, సైనాబజారురోడ్డు — మద్రాసు.
జిల్లాలు: ఆర్యన్ ఫార్మసీ.

పునర్జన్మము కలిగించు
మహాత్ముని ప్రసాదము
"పుం త్వ ఉద్దారక వర్ధక" అమృతతిలా
ఇది ధాతుక్షీణత, హస్తక్రియ, శీఘ్రపతనము మొదలగువానిని తొలగించి శుద్ధవీర్యంపుట్టించి వృద్ధిచేయును. దాంపత్యజీవితమందు సుఖమొందుటకు శ్రేష్ఠమైనది. రతిక్రీడయందు సాటిలేని ఆనందమిచ్చును. వీర్యమునుస్తంభింపుటకు శ్రేష్ఠమయినది. అశక్తులయిన యువకులకు, వృద్ధులకు వుత్సాహమిచ్చును.
ఎండిపచ్చిక వర్షంవల్ల మొలచినట్లు నవయవ్వనం వీర్యపటుత్వం, దీర్ఘస్ఖలనము, జీవనరములకు అద్భుతంగా శక్తి కలిగించి, స్త్రీ పురుషునికి సమాన ప్రేమకలిగించును. 'అమృతతిలా' వల్ల అంగ నరంలకుశక్తిస్థూలం కలిగి కురచఅంగమును పెంచును. 15 రో॥ జులకు 30 పొట్లములున్న 1 టిన్ని, అమృతతిలా సీసాపహా రు 10 లు పోస్టుఖర్చులేదు
రాజవైద్య H. M. కమాలుద్దీన్
కార్వేటినగరం P. O. —(చిత్తూరుజిల్లా

డాక్టర్ పెంచలస్
చర్మరంజన్
(రిజిష్టర్డు)
చర్మరోగములకు
చర్మరంజన్ డిపో నెల్లూరు

భారతదేశంలో జమీన్దారీల రద్దుకృషి, సమీక్ష

(7 వ పేజీ కొంవ)

వకాసుల స్వాధీనంలో నేవుంటవి. ఆశేకవగా సర్ భూములు, ఖౌద్ ఖష్ట (Khaud khasht) మొదలగునవి.

పరిహారం పూర్తిఆదాయానికి ఎనిమిదిరెట్లు. పరిహారానికితోడు, 5 వేలరూపాయల ఆదాయానికి మించని చిన్నజమీన్దార్లకు పునరావాస గ్రాంట్లు యివ్వబడును. ఈ పునరావాసగ్రాంట్లు 2 మొదలు 20 రెట్లవరకుండును. Wakfs, ట్రస్టులకు వాటి ప్రస్తుత సాంవత్సరిక ఆదాయమంత చెల్లించబడును.

ఈబిల్లు యింకొకఅడుగు ముందుకేసి, భూమి అమరికవిధానములో ఏకత్వం రూపొందించుట, రైతుకు స్వంతదారుహక్కు, స్వపరిపాలిత గ్రామ సాముదాయకపద్ధతిని అభివృద్ధిపరచుట మొదలగు వని సాధించుటకు పూనుకొంటున్నది. ఈగ్రామ సాముదాయం సాముదాయకభూముల స్వంతదారవుతుంది. భూమి పరిపాలన వాటికప్పగించబడుతుంది. ఈబిల్లు సహకారవ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుంది.

బెంగాలు:- పశ్చిమ బంగాళీ ప్రభుత్వం ఎలాటిశాసనము చెయ్యలేదుగాని, కొందరు శిస్తు వసూలుచేయువారిని రద్దుచేయుటకు పూనుకొన్నారు. ఒకబిల్లు ప్రవేశపెట్టి రాష్ట్రంలో కొంత కొంత ప్రాంతానికి ప్రవేశపెట్టుటకు ఆలోచిస్తున్నారు.

ఒరిస్సా:- ల్యాండ్ రెవెన్యూ, ల్యాండు రివిన్యూకమిటీ ఒరిస్సాలో ఇంకా పనిసాగిస్తూనే వుంది. ఈసమయంలోనే ఎస్టేట్లపై రైతుప్రతినిధుల, జమీన్దార్ల సంయుక్తపాలన వుండాలని ఆప్రధాని ఒకనోట్ తయారుచేశాడు. ఈపద్ధతికి రైతులు అంగీకరిస్తే, జమీన్దారుకు సంవత్సరానికి కొంతమొత్తం చెల్లిస్తారు. కొరవఆదాయం ఎస్టేటుఅభివృద్ధికి, చెరువులఅభివృద్ధి మొదలగు కార్యములకు వినియోగిస్తారు. ఈ సలహాకు ఒరిస్సాప్రజల అభిప్రాయ మెలావుంటుందోచూడవలసివుంది.

మధ్యపరగణాలు:- ఈ రాష్ట్రంలో మల్గుజార్ల పేరుతో చిన్న జమీన్దార్లున్నారు. రైతుకు, ప్రభుత్వానికి మధ్యదళారులను తీసివెయ్యాలని రాష్ట్రశాసనసభ 1946 సెప్టంబరులో ఒకతీర్మానంచేసింది. ఈ ఆశయంతోనే ఒకబిల్లు తయారుచేయబడి, శాసనసభలో ప్రవేశపెట్టుటకు సిద్ధంగావున్నది.

ఇటీవలగా ప్రభుత్వం మరొక సంస్కరణ చేసింది. ఈ మధ్యవరకు వారి మొత్తం రివిన్యూలో మల్గుజార్లవద్ద నూటికి 50 వంతులు, జమీన్దార్ల వద్ద నూటికి 30 వంతులు రివిన్యూ ప్రభుత్వం వసూలు చేస్తుండేవది. 1947లో మల్గుజార్లు చెల్లించే మొత్తాన్ని, వారిమొత్తం ఆదాయంలో 50 నుండి 75 వరకు; జమీన్దార్లకు 30 నుండి 50 వరకు-60 వరకుకూడా - పెంచింది. ఇవిగాక గ్రామ స్వంతదార్ల సెస్సులు చెల్లించవలెను. ఇవి మొత్తం ఆదాయంలో నూటికి 9 వంతులగును. వారికిముఖ్య ఆదాయమైన అడవులపై కేంద్రప్రభుత్వం ఆదాయపు పన్ను విధిస్తుంది. 1947 కొత్తచట్ట ప్రకారం నూటికి 5 వంతుల ఆదాయం తోలికి మాత్రం పోకుండా వదలిపెట్టబడింది. అందువల్ల యిప్పట రద్దు అంత ముఖ్యమైనదిగాదు.

బొంబాయి:- బొంబయిప్రభుత్వం ఎన్నో వ్యవసాయ సంస్కరణబిల్లులు ప్రవేశపెట్టింది. కొత్తబిల్లుద్వారా తాలూక్దారీ, ఖోటీ టెన్యూరు రద్దుగావింపబడబోతున్నవి.

పైన వివరించిన దానిలో జమీందారీరద్దుకు సంబంధించిన చట్టములయొక్కయు, బిల్లులయొక్కయూ ముఖ్యఅంశాలు తెల్పబడినవి. అదిసవివరముగాను సమగ్రమైనవి కావు. కాని వివిధబిల్లులలో వున్న ప్రధానఅంశాలను తెలియబరుస్తాయి- వాటిలో అనేక పోలికలుండటం, అనేకవిభేధాలు కూడా వుండుట సువ్యక్తమవుతూంది. వీటిలో గమనించవలసిన మొదటివిషయం, నష్టపరిహారనిర్ణయానికి సంబంధించినప్రాతిపదికను ఏర్పరచటంలో. —ఏరాష్ట్రానికారాష్ట్రము తమపద్ధతినే అవలంబించినవి. మద్రాసురాష్ట్రమునుబట్టి నిశ్చితమైన సంవత్సరాదాయం, తగ్గించబడ్డ శిస్తులో 25% వుంటుంది. మరలా సర్వే సెటిల్మెంటులు జరిగిన పిమ్మట తగ్గించబడినశిస్తు నిర్ణయింపబడుతుంది మద్రాసుచట్టంలో ఒకముఖ్యవిషయమేమిటనగా, పరిసర రైత్వారీభూములమీద ప్రస్తుతంవసూలు చేయబడుతున్న శిస్తుకు దగ్గరగా వుండేట్టుగా (జమీందారీ ప్రదేశాలలో) భూమిశిస్తును సర్వత్రా సవరించబడటం.

ఇతరచట్టాలలో జమీందార్లయొక్క "పూర్తి ఆదాయం" నిర్ణయింపబడుతుంది. దీనిలో భూమి శిస్తు, అడవులు, గనులు మొదలైనవాటివలనే వచ్చునదీ చేరుతుంది - ఈ పూర్తి ఆదాయంలోనుంచీ పరిపాలనఖర్చులు, ధర్మకార్యాలకైనఖర్చులు, ప్రభుత్వానికి జమీందారుచెల్లించవలసిన పన్నులు, వ్యవసాయ ఆదాయపన్నులు, ఇతర పబ్లిక్ పన్నులను మినహాయించి నికరాదాయము నిర్ణయింపబడుతుంది—

చెల్లించవలసిన మొత్తం నష్టపరిహారాన్ని నిర్ణయించుటకు, మద్రాసు చట్టంప్రకారము "నిశ్చిత సంవత్సరాదాయము" లెఖను, ఇతరరాష్ట్రాలలో "నికరాదాయము" లెక్కను గుణింపబడుతుంది. సంయుక్తరాష్ట్రాలుతప్ప మిగిలిన రాష్ట్రాలన్నిటిలోనూ Slab scaleపద్ధతినే అవలంభించాయి. సం॥ రాష్ట్రాలబిల్లులో జమీందార్ల నికరాదాయానికి 8 రెట్లు చెల్లించుటకు వీలుగలిగించబడింది. ఆ జమీనులు పెద్దవైనాసరే చిన్నవైనాసరే. సంవత్సరాదాయం రు 5,000 లు గానీ, అంతకంటే తక్కువగానీ వున్నటువంటి భూ ఖామందుకు, కొంతగ్రాంటుగూడా ఇవ్వబడుతుంది.

సం॥ రాష్ట్రాలబిల్లులో కొన్నిరకముల రైతుల నుండి శిస్తుకు పదింతలమొత్తాన్ని వసూలుచేసి నష్టపరిహారం చెల్లించటానికి ఒకనిధినికూడా ప్రోగుచేసే ఏర్పాటుకలిగించబడింది - దీనికితోడూ స్టేటుకూడా కొంతమొత్తాన్ని యిస్తుంది. అసలు యిప్పటికే ఒకకోటిరూపాయలు యిచ్చిందికూడా. ఈ విధంగా ప్రోగుచేయబడిన "నిధి"లోనుంచి జమీందార్లకు పరిహారం చెల్లించబడుతుంది.

అన్ని రాష్ట్రాలలోనూ, పరిహారం తాలూకు ఎంతెంత మొత్తాలు చెల్లించవలసివుంటో రమారమిగా లెఖ్ఖ వేయబడింది. సంయుక్తరాష్ట్రంలో ఈ మొత్తం రు 149 కోట్లు, బీహారులో రు 130 కోట్లు, మద్రాసు రాష్ట్రంలో $17\frac{1}{2}$ కోట్లు, ఇంతంత పెద్దమొత్తాలు కావటమేగాక, వీటిని చెల్లించటంవలన రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు తారుమారు కావచ్చు. అంతేగాక ఇంతపెద్ద మొత్తాలను మార్కెటులలో అప్పులు చేయటంకూడా కష్టసాధ్యమైన పని.

ఈ కారణంవల్లనూ, దేశంలోని ద్రవ్యోల్బణం వల్లనూ జమీందారీలరద్దు కొంతకాలంపాటు వాయిదావేయవలసిందిగా కూడా సూచించబడింది. ఈసమస్య చాలాముఖ్యమైనదేగాక బాగుచేయటానికి ఎంతమాత్రం వీలుకానిదికూడా. అందువల్ల, పరిహారాన్ని బాండ్లరూపంగా- అదీ ఇంకొకరికి అమ్మటానికిగానీ మార్చటానికివీలుగాని బాండ్ల (నాన్ నెగోషియబుల్ బాండ్సు) రూపంగా చెల్లించటొక్కటేమార్గం. ప్రస్తుత భారతప్రభుత్వ చట్టముయొక్క 290 సెక్షన్లోని నిబంధనలకు బాండురూపేణా పరిహారంచెల్లించటం సరిపోతుందా లేదా అను వాదోపవాదాలు కూడా ఎక్కువగావున్నాయి. ఈవిషయంమీద చాలమంది ప్రముఖవకీళ్ళకు కూడా భేదాభిప్రాయాలు కలిగినట్లు తెలుస్తున్నది. 290 సెక్షను వంటిదే మరొక కొత్త క్లాజును మన నూతనరాజ్యాంగంలో చేర్చారు. అదిఇంకా ఆమోదించబడలేదు. బాండ్లరూపంగా చెల్లించటానికిఅనుకూలంగా ఆ సెక్షన్ను మార్చవలసి వస్తుందికూడా. లేకపోతే జమీందారీసమస్య చిక్కుగా పరిణమించి త్వరితంగా విడదీయటం సాధ్యం కాకపోవచ్చు.

మద్రాసురాష్ట్రం చెల్లించవలసిన పరిహారం అంతపెద్ద మొత్తంకాదు గనుక, తనరిజర్వులోనుంచిగానీ, కరెంట్ వరుమానంలోనుంచిగానీ, వాయిదాలవంతున చెల్లించవచ్చును. రైతే పరిహారంలో కొంతభాగం చెల్లించునట్లు ఏర్పాటుచేయబడిన, యు. పి. బిల్లులోని నిబంధనల మూలంగా రాబోయేఫలితాలను గమనించవలసివున్నది. సి. పి. లోకూడా ఆక్రమణహక్కులు కొనుగోలు చేసుకోటం, 'మాల్ గుజారీ' రైతులయిష్టానికే వదలిపెట్టా, బిల్లులో అవకాశం కలిగించబడింది. కానీ రైతులు ఈహక్కును ఉపయోగించుకోన్న దేఅరుదు.

రద్దుశాసనాన్ని కోర్టులలో వ్యతిరేకించటం జరగవచ్చు. వివిధ రాష్ట్రప్రభుత్వాలు సంపాదించినటువంటి న్యాయశాస్త్ర సలహాలనుబట్టి, కోర్టులోజరగబోయేవ్యాజ్యాలవల్ల ప్రమాదమేమీ సంభవించబోదు. ఈ నాడు సంపూర్ణ అధికారమున్నది ఒక్క రాజ్యాంగ పరిషత్తుకే. కేంద్రప్రభుత్వమూ, రాష్ట్రప్రభుత్వాలూ, శాసనాధికారతలను కలిగి వున్నాయి. కాబట్టి ఒకవేళ రాష్ట్రాల అధికారం పరిమితమైనదేనని వాదించినా బిల్లులన్నింటికీ గవర్నర్ జనరల్ ఇచ్చిన సమ్మతి ఒక్కటేచాలు; ఏవైనా లీగల్ లోపాలు వున్నప్పటికీ తుడిచిపెట్టేయటానికి.

జమీందారీలను రద్దుచేసినంత మాత్రంతోనే మన వ్యవసాయ సమస్యలన్నీ తీరిపోవు. అది మొదటి మెట్టుమాత్రమే. ఎప్పుడైనా రద్దుచేయవలసిన అవసరంకంటే రద్దుచేసే శాసనం యిప్పటిగా పాసకేదనే కెల్లడించవలసివుంది. కానీ ఆటంకాలేమిటో మనకు తెలుసు. ఈ మాత్రమైనా జరగగలిగినందుకు మనం సంతోషించవలసివున్నది.

Courtesy:- HINDUSTAN TIMES.

పాడి యానాదమ్మ

ఈ మెది వెంకటగిరి డివిజన్ వెంకటగిరి ఫిర్కా రామరాజుపల్లె గ్రామము.

తే 26—3—32 దీ మేతపూరు పశువులు రాజాగారి కంచెలను బహిష్కరించి, ఫిర్కా భీమవరం అగ్రహారానికి రామరాజుపల్లెద్వారా తోలుచుండగా వెంకటగిరి యిన్స్పెక్టరు పోలీసు సహాయంతో, పశువులు పోకుండా అడ్డగించిరి. అప్పుడు రిజర్వు పోలీసులు చేసిన దౌర్జన్యములో రామరాజుపల్లెవాసి పాడి యానాదమ్మను బైనెట్తో పొడవగా రక్తప్రవాహమైనది. ఈ ఉద్యమంలో పురుషులేగాక స్త్రీలుగూడ ఎంత త్యాగంచేసినది తెలియగలదు.

ఈ మేపేరు వెంకటగిరి జమీందారీ ఉద్యమ చరిత్రలో శాశ్వతముగా ఉండుగాక.



పెట్లూరు గోవిందరెడ్డిగారు

తిక్కంపాడు.

గోవిందరెడ్డి లేఖంటే వెంకటగిరి ఉద్యమమే లేదు. ఇతన్ని ఎస్టేటువారు, పోలీసులు పెట్టిన బాధలు వర్ణనాతీతం. ఓట్లు యివ్వలేదని పసువుల నొద్దికి గొట్టారు. అవమాన పరచాలని ఎస్టేటు డిక్రీలన్నీ ఒకనాడు తెచ్చి వాకిట్లో గుమ్మరించారు. స్వంతవాకిలను ట్రాన్స్‌ఫర్ చేసుకొన్నారు. ఒకనాడు మంచంమీద పడుకొని రెడ్డిగారి దినపత్రిక చదువుతుంటే "ఎస్టేటు చేరికతో" జరిగిన దానినట్లుగారు, పట్టుబట్టుకొని వీధిలోయీడ్చి బడ బడయాడిచ్చి లాక్కొనిపోయి లెక్క చూపించేసు పెట్టారు. లాంగ్ తీసుకోవడానికి యింకా యెన్నో నిర్బంధాలున్నాయి. కాని వీరు తమ 1931 నుంచి ఉద్యమాన్ని ధైర్యంతో నడిపిన ప్రముఖులలో ఒకరు.



దొడ్ల రామిరెడ్డిగారు

వీరు 1930 లో జమీన్ రైతు పత్రికను ప్రారంభించుటకు ఆర్థిక ప్రతిపత్తినిచ్చి సహాయపడిన ముఖ్యదాయకులు. ఆనాడు వీరు చేయినివ్వకపోయినచో అప్పట్లో పత్రిక వెలువడియుండదు.

శాస్త్రీయ ఆయుర్వేద పేటెంటు ఔషధములకు..
క్షీరసముద్రం ఫార్మసీ
రాజమండ్రి

ఎస్టేట్లు పోతున్నాయి

[2-వ పేజీ తరువాయి]

వలకు చాలా ఎస్టేట్లు అప్పుడే నోటిఫై చేయబడ్డాయి. మూడవ శాసనం అసలు ఎస్టేట్లను రద్దుచేయుటకే. భారతదేశంలో గవర్నర్‌జనరల్ అంగీకారంపొందిన ప్రప్రథమ బిల్లుయిదే. కొద్దిరోజులలో రాష్ట్రంలోని ముఖ్యమైన ఎస్టేట్లు నోటిఫై కాబోతున్నవని తెలుస్తున్నది.

బీహార్‌లో, జమీన్దారీ రద్దుబిల్లు గవర్నర్ జనరల్ ఆమోదం యింకనుపొందలేదు. ఈబిల్లు రావడంలో కొంత విలంబనం జరిగింది. ప్రథమంలో యిండియాలో హైకోర్టు బిల్లు యిదే. కేంద్ర ప్రభుత్వం సలహాపై, కొన్ని సవరణలు చేసేనిమిత్తం గవర్నర్ జనరల్ తిరిగిపంపారు. బీహార్ శాసనసభ గవర్నర్‌జనరల్ సలహాను ఆమోదించి, కేంద్రప్రభుత్వంచే సూచింపబడ్డ సవరణాలను చేసింది. ఈకొత్తబిల్లు గవర్నర్ జనరల్ ఆమోదంపొందింది. దీనికితోడు, బీహార్ రాష్ట్రంలోని ఎస్టేట్లు, టెన్యూర్సుపై ప్రభుత్వ మేనేజిమెంటుకు శాసనసభ మరొకబిల్లు ఆమోదించింది. ఇప్పటికే, జమీన్దారీ రద్దుశాసనం అమలుకు వచ్చేవరకు వున్న మధ్యకాలంలో కొన్ని ఎస్టేట్ల పరిపాలనను స్వాధీనం చేసుకొనుటకు యీబిల్లు ప్రకారం అవకాశముంది.

సంయుక్తరాష్ట్రాల, 1949 జమీన్దారీరద్దు బిల్లు, భూసంస్కరణ బిల్లులు, భూమిని దున్నేవాడికి, ప్రభుత్వానికి మధ్యవుండే దళారీలను తొలగించుటకు వుద్దేశింపబడింది. ఇది ఆ శాసనసభలో ప్రవేశపెట్టబడి, సెలక్టుకమిటీకి పంపబడివుంది. ప్రత్యేక స్వత్వాలను స్వాధీనపరచుకొనుటకు వ్యవసాయ బిల్లొకటి శాసనసభలో ప్రవేశపెట్టబడి ఆమోదంపొందింది.

అస్సాంలో కొన్ని నిర్ణీతప్రదేశాలలో జమీన్దారీలను రద్దుచేయుబిల్లు ఆమోదింపబడింది. బీహార్‌బిల్లు మాదిరే, అదేవుద్దేశ్యంతో, వెంటనే ఎస్టేట్ల మేనేజిమెంటును స్వాధీనపరచుకొనుటకు వేరొకబిల్లును సెలక్టుకమిటీనుండి వచ్చింది.

సల్లు జాగీరువిధానమున్న మధ్యపరగణాల్లో, మల్గుజారీలను రద్దుచేయుటకు ఒకబిల్లును తయారుచేస్తున్నారు. బెంగాల్లో జమీన్దారీల రద్దుకు బిల్లు ప్రకటించలేదుగాని, సుందర్‌బన్స్ ప్రదేశంలోని ఎస్టేట్లను స్వాధీనం చేసుకొనుటకు ఒకబిల్లు తీసుకొనరావ ప్రయత్నిస్తున్నారు.

ఒరిస్సాలో, జమీందారీరద్దుకు మార్గాలను, విధానాలను సూచించుటకు ఒకకమిటీ పనిచేస్తున్నది. దానిరిపోర్టు యింకా అందుబాటులోలేదు.

వ్యవసాయ సంస్కరణలకు తోడు తాలూకాదారీ, ఖోట్ టెన్యూరులను రద్దుచేస్తామని బొంబయి ప్రభుత్వం ప్రకటించింది.

ఎస్టేట్సుక్రిందకు వచ్చేవి తూర్పుపంజాబులో లేవు.

సంస్థాన యూనియన్లలో జాగీర్లు, ఎస్టేట్లు చాలావున్నవి. వాటిని రద్దుచేయుటకు ఆయా ప్రభుత్వాలు తీవ్రంగా ఆలోచిస్తున్నవిగాని, అవి ఆచరణకు రాలేదు. మైసూర్‌లో ఒక కమిటీ విచారణచేస్తున్నది.

పైన వివరించిన ప్రకారం వివిధశాసనాల అవకాశాలు, వాటివిషయాలు చర్చిద్దాము.

మద్రాసు:- పర్మనెంట్ సెటిల్మెంటు రద్దుచేయబడుటకు, పర్మనెంటు సెటిల్మెంటు ననుసరించి కొందరు జమీందారులకు భుక్తమైయున్న హక్కులను రాష్ట్రంలోనికొన్ని యితరయెస్టేట్లను స్వాధీనం చేసుకొనుటకు, ఆ ఎస్టేట్లలో రైత్వారీపద్ధతి ప్రవేశపెట్టుటకు యీచట్టంలో అవకాశముంది. తేది నోటిఫై చేసినప్పటినుండి, సాముదాయిక భూములు నాగలిభూములు మొదలగునవన్నిటితో పూర్తిఎస్టేటు, ఏలాటిహక్కులు లేకుండా, ప్రభుత్వానికి స్వాధీనమౌతుంది.

పరిహారం $12\frac{1}{2}$ మొదలు 30 స్లాబ్ స్కేల్ మీద యివ్వబడుతుంది. నిర్ణీతమైన ఆదాయం (Basic annual revenue)1000 రూ. మించనప్పుడు మాత్రం అధికస్కేల్ యివ్వబడుతుంది.

బీహారు:- కొంతకాలంక్రితం రాష్ట్రశాసనసభ జమీన్దారీరద్దుబిల్లును ఆమోదించింది. భూస్వాములు, టెన్యూరుహోల్డర్లున్నుకుంటున్న అన్ని హక్కులు-చెట్లు, అడవులు, ఖనిజములు, గనులు మొదలగువాటిపై వారికుంటున్న హక్కులను ప్రభుత్వం తీసుకొనుటకు యీబిల్లువల్ల అవకాశం కలుగుతుంది. ప్రభుత్వం యిష్టమొచ్చినప్పుడు ఎస్టేట్లను నోటిఫైచేయుటకు తుదిసారి ఆమోదించినప్పుడు చేర్చారు. అసలు, మొట్టమొదటిబిల్లులో నోటిఫైచేసినా చెయ్యకపోయినా ఆరునెలల తర్వాత ఎస్టేట్లన్నీ వాటంతటవే ప్రభుత్వస్వాధీనమగునని తెల్పబడివుండినది. క్లాజుకు, తర్వాత సవరించబడింది.

పరిహారం సాంవత్సరికఆదాయానికి 3 మొదలు 20 స్లాబ్ స్కేల్‌లో యివ్వబడుతుంది. పరిహారము రొఖంగాగాని, బాండ్లరూపేణాగాని చెల్లించబడును. ఈబిల్లు గవర్నర్‌జనరల్ ఆమోదము పొందింది. త్వరలోనే ఆచరణకొస్తుంది.

దీనితోడు Bihar State Management of Estates and TennuresBill 1949 (ఎస్టేట్లు, టెన్యూర్ల మేనేజిమెంటు బీహార్ ప్రభుత్వంక్రిందకు తెచ్చేబిల్లు)అనే పేరిట మరొకబిల్లును బీహార్‌శాసనసభచేసింది. ఈ బిల్లుమూలంగా అన్నిస్టేట్సు, టెన్యూర్సు బీహార్ ప్రభుత్వ పరిపాలనక్రిందకు వస్తాయి. రాష్ట్రప్రభుత్వం ఒక నోటిఫికేషన్‌ద్వారా ఏ ఎస్టేటునుగాని, టెన్యూరుగాని ఈ రాష్ట్రప్రభుత్వ పరిపాలన క్రిందకు తీసుకొనిరావచ్చు.

ఆరాష్ట్రంలో జమీందారీల నోటిఫికేషన్‌కు, యిప్పటికివున్న మధ్యకాలంలో ఉపయోగపడుటకు యీబిల్లు వుద్దేశింపబడింది.

అస్సాం:- జమీన్దారీ రద్దుబిల్లువల్ల గోల్పారా, గారోహిల్స్, చాచర్లలో ప్రొప్రయిటర్లకు, టెన్యూర్‌హోల్డర్లకువున్న అన్నిహక్కులు పర్మనెంటుగా సెటిలైన యితర ప్రదేశాలహక్కులు యితర ఎస్టేట్లను ప్రభుత్వం స్వాధీనపరచుకొనవచ్చును. రైతుచెల్లించే శిస్తుతోగూడా ప్రస్తుతం జమీన్దారుకువచ్చు మొత్తం ఆదాయఆధారంగా అడవులపైవచ్చు ఆదాయం 50 సంవత్సరాలకు సరాసరితీసికొని వాటి మొత్తంఆదాయం, మరికొన్ని యితరమార్గాల పరిహార స్టేట్‌మెంటు తయారుచేయబడును. దీనిలో కొన్ని తీసివేయబడును. జమీన్దారు చెల్లించేరివిన్యూ, తాకీదారీ, మునిసిపల్ పన్నులు, వ్యవసాయాదాయపుపన్ను, $12\frac{1}{2}$ మొదలు $17\frac{1}{2}$ వరకు పరిపాలనా ఖర్చులు, 3 మొదలు $12\frac{1}{2}$ వరకు అభివృద్ధిపనులకు కేటాయించడం యీ తీసివేతక్రిందకువస్తవి. ఈపరిహారం కొంతరొక్కంగా, కొంత బాండ్లరూపంగా చెల్లించబడుతుంది.

సంయుక్తరాష్ట్రాల:- 1949 జమీన్దారీ రద్దుబిల్లు, వ్యవసాయసంస్కరణబిల్లు, పొలందున్నేవాడికి, ప్రభుత్వానికి మధ్యదళారిని తీసివేయుటకు, వారిహక్కులు స్వాధీనపరచుకొనుటకు, జమీన్దారీరద్దుఫలితంగా భూమి అమరికవిధానానికి సంబంధించినచట్టం సవరించుటకు అవకాశం కల్పిస్తుంది. ఈబిల్లులో తీసివేయని మధ్యవర్తుల హక్కులు రాష్ట్రప్రభుత్వంచే నోటిఫై చేసినతేదీనుండి, ఎలాంటి చిక్కులులేకుండా, ప్రభుత్వానికి సంక్రమించును. సాగుభూములు యీ

— కొరవ 6-వ పేజీలో

అందమంతా యిందులోనే ఇమిడివున్న ఎవరమ్మా తయారుచేసింది?



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు
నగలవర్తకులు — నెల్లూరు

ఇండ్లు కట్టుకొనుటకు
మంచి కొయ్య
నాణ్యమునకు, గట్టితనమునకు
హిందూదేశ మంతటిలోను
ప్రఖ్యాతిజెందినది
సి. పి. టేకుకొయ్య
తక్కువధరలో దొరుకుచోట్లు
అక్కన వెంకయ్య & సన్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు
నేషనల్ టింబర్ కంపెనీ
సంతపేట .... నెల్లూరు.

కుష్ఠు * బొల్లి
మేహపుమచ్చలు – సెగ – సవాయి వగయిరా వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
వెంటనే క్యాటలాగుకు వ్రాయుడు.
జి. వి. రెడ్డి – ప్రొప్రయిటరు.
బి. రెడ్డి అండ్ కో. [రిజిష్టర్డు]
గోపాలపురం — తూర్పు గోదావరిజిల్లా
—(వయా) - రేలంగి—

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
మాయందుఅనుభవంగా పనిచేస్తుంది. అవ్యాధి నుండి నిమ్ములవిముక్తులకేస్తుంది. దిగులుపడవలసినలేదు వారం మందు రు 7-0-0
డాక్టర్ బొమ్మా కేశవులు,
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

ప్రఖ్యాతి చెందిన
లక్ష్మీ సుగంధ వక్కపొడి



అన్నిచోట్ల దొరుకును
లక్ష్మీ టీటల్‌నట్ వర్క్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు
వక్కలు పాతికేనీ యివ్వబడును-

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి



శ్రీ పాణకా కనకమ్మ



స్వర్గీయ
పాణకా సుబ్బరామరెడ్డి

జమీందారీరద్దు కృషికి యీకుటుంబం మూలకారణం, వెంకటగిరి జమీందారీలో యీకుటుంబం 800 యకరాలా ప్రీమియం గట్టి తీసుకున్నది. 5 వేల శిస్తు. కావలెనని యీ కుటుంబంమీద దంపాడితనంతో సాధించి నష్టపరచారు. 1926 సం॥ యెన్నికలో రాజా పార్టీవిధ్యాన్ని వ్యతిరేకించిన కారణంతో లక్షలచేసే భూములను పువ్వు నీళ్లకు పూడబెరుక్కొని తన నౌకర్లపేర బినామీగా బెట్టి స్వంత కమతంక్రింద వ్యవహరిస్తున్నారు.

1929 సం॥లో జమీన్ రైతు సంఘస్థాపనకు, 1930 లో జమీన్ రైతు పత్రిక స్థాపనకు యీ కుటుంబమే కారణం. యీ కుటుంబశాపమే జమీందారీ విధానరద్దుకు ముఖ్యకారణం.

(గేయం మూడవపేజీ కొరవ)

కానీనధికంబు - చెపితె శిగ్గులేదు - మావ్రక్క తోతారబోయి.
బోయి - మాకొంపగూల్చుతారోయి.
కరకు - మా కెవరుదిక్కురారోయి.
యిట్టి - మాటలన్నారంటె మాడ్చివేస్తారోయి. ॥మా॥
రిక్రిఅముడుకుబెట్టి - దివ్వపేటుబొబట్టి - ఓట్లభిక్షకు వచ్చుతారు.
వారు - వలదంటె మాటవినుకోరు.
మాకష్టాయి జూస్తేసమూరు.
యిక కాదంటె మమ్ములను - కాల్చిపారేస్తారు ॥మా॥
పనులదొడ్డిగొట్టి - పాడిబట్టెన్ /ట్టి - ఓటివ్వమని చంపుతారు.
వేరు - మాటనోటికి రానీరు.
దుష్ట - కోటినితసికొల్పుతారు.
మాదు - నోటికిసంకెళ్ళేస్తారు.
కడకు - ఓటు దీసుకపోయి - చేటుమూడుస్తారు. ॥మా॥
పన్నులధారలు - పల్లీసలు వాలు - పైగాకోర్టులఖర్చులోయి.
వీటి - దారిమెప్పుడు తొలగునోయి.
రైతుకు హాయిగ బ్రతుకెప్పుడోయి.
యీదుష్ట పద్ధతినెప్పుడు - తొలగింతువో దేవ ॥మా॥
రైతుమేలుకొక్క - రాగిదమ్మిడైనా - ఖర్చుపేయగ బూనుకోరు.
దుఃఖకరము జెప్తే పీరతీరు.
కోలా - అటలకు దారబోస్తారు.
ప్రజాఃధనాని పీరు వరిగణించగలేరు. ॥మా॥
కలకాలమెండనక - కష్టించిపండించి - కతనాదు మాకడుపుగొట్టి.
మాదు - కొంప భగ్గునమండబెట్టి.
మాదుక ఢల్లీ దుమ్మెత్తి కొట్టి.
వారు - కళ్ళములో గింజైన మళ్ళకుండ జేస్తారు. ॥మా॥

రంగాగారి సందేశం
[మొదటిపేజీ కొరవ]

ఉద్యమంపైఫు ప్రత్యార్థకంగా దృష్టిసారించారు జమీందారీ జులుముకు ఎదురుతిరిగి తమ పోరాటంలో ఒంటరిగా నిలవవలసినవారైయ్యారు ఆంధ్రదేశంలోని జమీన్ రైతులంతా. తమ బాధలను వెలిబెట్టుకోటానికి రైతులకు సభలు జరుపుకొనే హక్కు కూడా లేకపోయింది. అనేక ప్రదేశాలలో వారిసభలు విచ్ఛిన్నం చేయబడ్డాయి. వారి నాయకులను అనేకబాధలుపెట్టారు. అనేకస్థళాల్లో వారినాయకులకు తిండికూడా పెట్టనివ్వలేదు.

"ఆంధ్రదేశంలోని జమీందారీ రైతులను నానాబాధలపెట్టిన ఘోర నిరంకుశత్వం అంతపెద్దది. జమీందారులూ, అనాటి ప్రభుత్వమూ ఈ రెండిటియొక్క వ్యతిరేకత వుండినప్పటికి ఉద్యమం నెమ్మదితోనైనా, నిలకడగా ముందుకు సాగింది. 1931 లో జమీన్ రైతులయొక్క ఆర్థిక పరిస్థితులను పర్యాలోచించుటకై ఆంధ్ర జమీన్ రైతులు నా అధ్యక్షతన నియమించిన ముప్పై కమిటీ, రాష్ట్రంలో ప్రతి ఎస్టేటుకువెళ్ళి అక్కడ జమీందారీ నిరంకుశత్వానికి గురియైన రైతులనుండి సాక్ష్యం సంగ్రహించింది. అప్పటిలో రైతులు కష్టనిష్టూరాలను బహిరంగంగా చెప్పకోలేక పోయినారు; కమిటీ ఎదుట సాక్ష్యం చెప్పకోలేక పోయినారు. అనేక ప్రదేశాలలో ఈ కమిటీ ప్రచ్ఛన్నంగా సంచరింపవలసివచ్చింది.

"వాళ్ళ నాయకులు ఖూనీచేస్తామని బెదిరించబడ్డారు. ఇటువంటి కష్టాలను ప్రమాదాలను ఎదుర్కొంటూనే కమిటీ ధైర్యంతో తన పని సాగించి రిపోర్టు ప్రకటించింది. ఈ రిపోర్టు జమీందారీరద్దుకు మార్గాన్ని ఏర్పరచింది. జమీన్ రైతుల ఎడతెగని అందోళన్నే లేకుంటే 1937 సం॥పు ప్రకారం కమిటీ వుండేది కాదు. మేము ప్రకటించిన "జమీన్ రైతుల" ఆర్థిక స్థితిగతుల రిపోర్టు ఈ సమస్యను భారత ప్రజానీకంముందు మిక్కిలి ప్రాముఖ్యంతో తీసుకొనిరాబడింది. వాటినుంచి పత్రికలు దానిని అందుకొన్నాయి.

"1933 లో గాంధీమహాత్ముడు వెంకటగిరికి వచ్చి, జమీందారీ పద్ధతి నిర్మూలించాలని పలికినప్పటినుంచీ కాంగ్రెసువాదులుకూడా ఉద్యమంపైన శ్రద్ధ కనబర్చసాగారు. ఫైజాపూరు కాంగ్రెసు, తమకిసాన్ కార్యక్రమంలో, జమీందారీ రైతుల స్థితిని బాగుపర్చటంకూడా ఒక అంశంగా చేర్చవలసిన అవసరాన్ని గుర్తించింది. 1946 లో కాంగ్రెసు యెన్నికల ప్రణాళికలో జమీందారీలను పూర్తిగా రద్దుచేయుటకు అనుకూలాన్ని ప్రకటించటంతో మరొకంత ముందుకుసాగింది. వివిధ రాష్ట్రాలలోనూ కాంగ్రెసుప్రభుత్వాలు జమీందారీల రద్దుశాసనాన్ని చేసి దానిని ఆచరణలో పెట్టడానికి ప్రారంభం చేస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను.

"భయ భరిత పరిపాలనకు ప్రారంభోత్సవం చేయదలచిన వాళ్ళందరికీ, జమీందార్లకు నష్టపరిహారం ఇవ్వకూడదని చెప్పడం సులువే. జమీందారీలను రద్దుచేయటానికీ, తిరుగుబాటు లేకుండా సాంఘిక పరివర్తనం కలిగించటానికి సరియైనమార్గాన్ని, గాంధీగారి మార్గాన్ని కాంగ్రెస్ అనుసరించింది. ఒక్క రక్తబిందువైనా రాలకుండా అట్టి సాంఘికవిప్లవాన్ని కాంగ్రెస్ సాధించింది. సంస్థానాల సమీకరణ - రాజుల పాలనకుస్వస్తి, జమీందారీవిధానానికి రద్దు కలిగించి అహింసాత్మక విప్లవశక్తి సమర్థతను చాటింది—

"నిజముగా నేడు ఒక్క మద్రాసురాష్ట్ర జమీన్ రైతులకు మాత్రమే విమోచన దినము కాదు. ఇతర అన్ని రాష్ట్రాల జమీన్ రైతులకూ ఇది విమోచనదినమే; అందరి విమోచనానికీ ఇది ప్రారంభం కానీ మన భారతరైతులు ఇంతటితో తృప్తిపడరాదు. వెంటనే, భూమి శిస్తు విధాన సంస్కరణమూ, వ్యవసాయ కూలీల కనీసవేతననిర్ణయానికీ, ధరలను స్థిర పరచడానికీ, సేద్యపు ఏర్పాటును వృధ పర్చుకోడానికీ ప్రజాస్వామ్య పద్ధతిలో కోపరేటివ్ విధానం ప్రకారం ధాన్య విక్రియానికి, గ్రామ గృహ నిర్మాణానికీ, తదితర, అనేక వ్యవసాయ ప్రణాళికలను తీసుకరావటానికీ కృషి చేయవలసి యున్నది. జమీందారీ రద్దు శాసనం వంటిది ఇనాందారీ రైతులకుకూడా అన్వయించేందుకై పాటుపడుతున్న ఆంధ్ర రైతాంగాన్ని, ఆంధ్ర రాష్ట్రకిసాన్ కాంగ్రెస్‌లో చేరి దానికి మరింత బలం కలిగించమని విజ్ఞప్తి చేస్తున్నాను. మరో ప్రత్యేక "ఇనాందారీరద్దు చట్టాన్ని" చేయవలసిందని కోరుతున్న ఇనాంరైతులకు తోడ్పడవలసిందిగా, రైతులకూ ప్రజలకూ మనవిచేస్తున్నాను."

యాలము ప్రకటన

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో.

E.P. 210 of 49 O.S. 553 of 47

రేబాల లక్ష్మీనర్సారెడ్డి —డిక్రీహోల్డరు.
పొత్తూరు లక్ష్మయ్య శెట్టివగైరాలు —ప్రతివాద్లు.

యీనెంబరున యిందుక్రింద వివరించిన షెడ్యూలు దాఖలా ప్రతివాదుల తాలూకు స్థిరాస్థిని తే 17–10–49 ది పగలు 10 గం॥ల లగాయతు నెల్లూరు జిల్లాకోర్టువద్ద కోర్టువారివల్ల యాలము జరిపించబడును.

— షెడ్యూలు —

నెల్లూరు సబురిజిస్ట్రారులోచేరిన నెల్లూరుటవున్ బజారుకు పడమర శ్రేణిలో మునిసిపల్ పాతవార్డు నెం. 17 రు మునిసిపల్ డోరు నెం. 122 రు కొత్తవార్డు 19 కొత్త డోరు నెం. 375 రు గల మిద్దెయిల్లు వగైరాలుకుహద్దులుః. [తూ] బజారు వీధి, [ద] యీయింటిలోని స్వంతగోడ, [ప] యీకొట్టు ముల్లంగి వెంకయ్య ఖాళీస్థలముకు దక్షిణముగాయుండె సాయిబుల మాన్యంతాలూకు ఖాళీ స్థలంనెంబడి యీయింటి స్వంతగోడ, [ఉ] 3-వ నఫరు రాధాక్రిష్ణయ్య భాగముకురాబడిన కొట్టుకు యీకొట్టుకు మధ్యనవుండే వుమ్మడిగోడ యీహద్దులలోని సుమారు 8 అంకణములు మిద్దె కట్టుబడిగలయిల్లు కొంతదూరమున్న సదరు మిద్దెయింటికి అవల పడమరభాగములో పాటు చిల్లపెంకు కట్టడము సుమారు $1\frac{1}{2}$ అంకణములున్న యీకొట్టుకు సంబంధించిన సమస్తహక్కులున్ను క్రయం రు 10000—0—0 లు.

రేబాల దశరథరామిరెడ్డి,
డిక్రీహోల్డరు అడ్వొకేటు.

కావలి డి॥ ము॥ కోర్టులో

E.P. 218 of 48. – O.S. 90 of 35.

తూమాటి వెంకటరెడ్డి —వాది.
(2.) షేకు మదారు సాహేబు వగైరాలు సాకిన్ గండవరం. కోవూరుతాలూకా. —ప్రతివాద్లు

యీ క్రింద వుదహరించబడిన షెడ్యూలు దాఖలా 17–10–49 తేదిన ఆస్తి యీ కోర్టువారియెదుట యాలంజరుగును—

కోవూరుతాలూకా గండవరం గ్రామంలో 2 ప్రతివాదికి హక్కు అనుభవంగల ఆస్తి వివరం—

(2) నెం 197 రు పట్టా దాఖలా కోరుమాగాణి సర్వే నెం 313 రు యం 2–0 లు శిస్తు 12–8–0 గల భూమి క్రయం. 3000–0–0

(3) డిటో గ్రామంలో యింటికి హద్దులు:– (తూ) రాజవీధి. (ద) మారంరెడ్డి కమలమ్మతోటకొంత వరకు మాగుంట మీనమ్మ తోట కొంత వరకు (ప) వీధి. (ఉ) షేకు నన్నేసాహేబు వాములదొడ్డి, యీ హద్దులలోని 3 అంకణముల మిద్దెయిల్లు అందుపైన పేరియుంటె $\frac{1}{2}$ అంకణం మిద్దెయున్ను, యిందుకు సంబంధించిన ఖాళీస్థలం 22 అంకణములున్ను యిందులో 3 అంకణముల పూరి వంట వసారా 1 టిన్ని, 3 అంకణముల పూరి పశువుల వసారా 1 టిన్ని. కిటికీలు అరవరలు. తైకప్పు సామానులు క్రయం— 1500—0—0

—పసుమర్తి సత్యనారాయణ, వాది. ప్లీడరు.

— జమీన్ రైతు —

సాలుచందా	రు 6–4–0
విడిపత్రిక	0–2–0

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu Zamin Ryot Power Press 170 Thipparajuvari St., Nellore

నెల్లూరు జిల్లా బోర్డు ఎన్నికలు

పోటీలేకుండా 22 మంది కాంగ్రెస్ అభ్యర్థులొచ్చారు

ఒక కాంగ్రెస్ అభ్యర్థి లాలూచీపడి వదలుకొన్నందున ఒక సోషలిస్టు వచ్చాడు

ఎన్నికల కోలాహలం

కాంగ్రెస్ సంస్థ – ఇతరసంస్థలు

200 సం॥ లనుండి ప్రబలిన అశాంతి యిప్పుడు 2 సం॥ లనుండి అధికారంలోవున్న కాంగ్రెస్ మీదపడ్డది. దానికితోడుకమ్యూనిస్టు, సోషలిస్టు పక్షాలు ప్రజలను రెచ్చగొట్టడం, సమ్మెలు పాగించడం, ఉత్పత్తినిలేగ్గించడం, మున్నగు విధ్వంసక కార్యక్రమాలకి పూనుకొన్నవి. హైదరాబాదు హత్యలు, దోపిళ్ళు, గృహదహనాలు, యివన్ని యిందుకునిదర్పణం. యుద్ధమయొక్క శాపము యింకామనలబాధిస్తున్నది. కానీ పరాయిపాలన కంటే మనంచాలా మెరుగు. అక్కడంతా చాలా కాలంగా స్వాతంత్ర్యం అనుభవించేవాళ్ళు. కావున ప్రజలకు బాధ్యతతెలుసు. ఇక్కడవాని సత్వంలో చాలాకాలం మునిగియున్న దేశం కావునను, విద్య చాలా తక్కువయున్న దేశంగావునను సామాన్య ప్రజలను సులభంగా రెచ్చగొట్టవచ్చు. అదేయిక్కడజరుగుతున్న ప్రచారం. కాంగ్రెస్ పరిపుష్టాలు పాకిస్థాన్, కాశ్మీర్, కాందిశీకులసమస్య, స్వదేశసంస్థానాలు, హైదరాబాద్ – యీచిక్కులను శాంతంగా, సమర్థనీయంగా తీర్చుకుని జమీందారీలరద్దు, భూమిసంస్కరణలు పరిపోషపెట్టి పోతున్నవి. కావున కాంగ్రెస్ పరిపుష్టాన్ని బలపరచి తక్షణ చిక్కులన్నిటిని శాంతియుతంగా తీర్చుకోవలసి యున్నది.

స్వతంత్రపక్షమున్నది దేశమంతా వ్యాప్తమైన పక్షంగాదు. ఎదిమట్టుకువారు జిల్లాబోర్డు సభ్యత్వాలకు ప్రాకులాడేవారు. వీరికి క్రమశిక్షణలేదు; పిరికిపైన చాయకుములేదు, కట్టుదిట్టాలులేవు, పండించే దిక్కులేదు. కావున కాంగ్రెసుపక్షాన్నే గెలిపించవలెను. స్వతంత్రులన్నవాళ్ళు ఏ ఒకరిద్దరు వచ్చినను ఏమిచేయగలరు? వారికి పక్షబలంలేదు. కావున ప్రజలు స్వబుద్ధిని వినియోగించి ఈ పలాసంస్థను బలపరచి, దేశాన్ని అశాంతినుండి కాపాడుదురుగాక.

పిర్కాలవారి పరాచు

అల్లూరుపిర్కాలో చిన్నారెడ్డి వదలుకొన్నట్లే. ఇక రామక్రిష్ణారెడ్డిది విజయసంకా.

♦ ♦ ♦

కోవూరులోగూడా కాళయ్య గెలుస్తాడు. ఖద్దరు మిత్రులు యిప్పటికైనా వ్యక్తిద్వేషాలు మరచిపొమ్మని ప్రార్థన.

♦ ♦ ♦

ఉదయగిరి:- కమ్యూనిస్టు అభ్యర్థి బసవారెడ్డి శంకరయ్య విరుద్ధాచేసుకున్నట్లు అధికార్లవద్దకు కాగితం వచ్చింది. అధికార్లు ఆమోదించారు. అనాటి నామినేషన్ ఎవడు పోనంటాడు, ఈదినం విరుద్ధాయిల్ ఎవడుకాదంటాడు? మన దళయ్య పోటీలేని అభ్యర్థి.

♦ ♦ ♦

నెల్లూరు:- పి. సి. రెడ్డి యెదటి పక్షంవారు ఎంతో దుష్ప్రచారంచేసినా అతని డిపాజిటును కోల్పోయేట్టు చేయలేరు.

♦ ♦ ♦

గూడూరు:- తిక్కవరం ఫిర్కాకు గూడూరు జిల్లాలో ఎవ్వరు వ్యక్తి దొరక్క అల్లూరు ఫిర్కా నుండి ఒక కిట్టుల రమణయ్యను తెచ్చి పోటీ వేయించాయ సోషలిస్టు పక్షాన. తిక్కవరం, ఏరూరు గ్రామాల్లో పి. సి. రెడ్డి, కిట్టుల రమణయ్య ప్రచారానికిపోతే వీసేవ్యక్తే రాలేదట. డిపాజిటు వస్తుందని వారికే నమ్మకంలేదు.

♦ ♦ ♦

నాయుడుపేట:- రాజీపర్యటనాలు విఫలమైనవి. యికయుద్ధమే. వల్లారెడ్డిమీద వ్యతిరేకభావమే కాంగ్రెస్‌మీద ధ్వజానికి కారణమంటారు. అదంతా అబద్ధం. నెల్లూరుపల్లి వెంకురెడ్డి రాజాగారినాకరిగా 4 దినాలుండి ప్రజలను యేడిపించుకతిన్నది యింతలో ప్రజలు మరచిపోతారా? యాకసిరి సుబ్బానాయుడు కుటుంబం కాంగ్రెస్‌కు వ్యతిరేకంచేయగూడదని మావిజ్ఞాపన.

♦ ♦ ♦

దర్శి:- నాయుళ్లని, మహానందను ఏకంకానీ ప్రయత్నం ఇక్కడఅవసరం. తాలూకా పరిస్థితులు మాడండి! వెంటనే సర్వేకావలసియున్నది. 7 తేది కందుకూరు డిస్ట్రిక్టెక్టరు దర్శి- పాదిలి స్వాధీనం చేసుకొంటున్నాడు. ఏన్నో ప్రలాపరాలున్నవి. తామాటవిను మహావందా! వ్యక్తిద్వేషాలు మరచిపో!

♦ ♦ ♦

పొదిలి:- అలవల నరసింహానికి స్వబుద్ధి లేదు. తోకతెగిన వక్కమాదిరి కర్మ కాంగ్రెస్‌నుండి రాజీనామాపెట్టి, నరసింహంచేతబెట్టించాడు. నరసింహం శాశ్వతంగా కిందపడిపోయినాడు! మాకేసేనినర్సయ్య శాశ్వతంగా కాంగ్రెసులో ప్రధానుడైపోతాడు. నర్సయ్యను క్రింద తోయబోయి, నరసింహమే కిందబడ్డాడు.

♦ ♦ ♦

కలువాయి – విరువూరుసర్కిల్:- కాంగ్రెస్ అభ్యర్థికి పోటీగా కరణం పద్మనాయుడు నిలబడ్డాడు. కాంగ్రెస్ అభ్యర్థి బట్టేపాటి రామిరెడ్డితో బ్యాక్యూర్ మెంటు విషయంలో కలిగిన ద్వేషాన్ని పురస్కరించుకొని విరూరు గోటిగుండాల వెంకటాద్రిమరెడ్డిగారు కాంగ్రెసుకు వ్యతిరేకంగా చేస్తున్నాడు. సంగంలో తమ్ముడు బాలిరెడ్డి కాంగ్రెసుకు అనుకూలుడు, విరూరులో అన్న వెంకటాద్రిమరెడ్డి వ్యతిరేకుడు. ఏమిస్వారస్యంగావుందో చూడండి వ్యక్తిద్వేషావలం! పద్మనాయుడు ఇదివరకు జస్టిస్‌పార్టీకి అండగావుండి జమీందార్లను సపోర్టుజేసి స్వార్థం కోసం ఏమైనాచేసి భ్రష్టాతిపొందిన వ్యక్తి. ప్రజలు యింతమాత్రం గమనించరా? కలువాయి

—కొరవ 4వ పేజీలో

జిల్లాబోర్డు రైతు

★★★ సపోర్టమెంటు ★★★

● నెల్లూరువద్ద పెన్నలో దేశభక్తుని అస్థి నిమజ్జనం ●



పెన్నకు ప్రశాంతంగా సాగిపోతున్న ఊరేగింపు



పటివద్ద శ్రీ పొన్నలంటి రాఘవయ్యగారు అస్థి విసర్జన కర్మ చేయుట

[ఈ ఫొటోలు మద్రాసు ప్రెస్ తీసినది]

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

అసలు No 53 of 49 I A. 154 of 49

ఆలూరు రామయ్య ... —వాది.

సంధి వెంకట — (మైనర్) కానూరు — మజరా రావపాళెం ... —ప్రతివాది.

ప్రతివాది బత్తులపల్లి పెదవెంగయ్య పేరటికి వ్రాయించియిచ్చిన తే 25–3–47 దిగల ప్రామిసరీనోటు వాదిపేరటికి ట్రాన్స్ఫరు కాబడినందున సదరు ప్రోనోటు అసలుఫాయిదాలు 643–12–0 రాబట్టుకొనుటకు పై దావా దాఖలై డిక్రీ తాఖీదు జారీ కాబడి దావాయున్నా ఫాల్ జప్తి పిటి షనున్నూ ప్రతివాదికి నోటీసు నిమిత్తము తే 16–9–49 దికి వాయిదా వేసియున్నది. ప్రతివాదికి ఆక్షేపణలున్న ఎడల హైకోర్టులో వాయిదా రోజున హాజరై తెలుపుకొనవలెను.

యస్. పురుషోత్తమరావు,
అడ్వకేటు.

ఒంగోలు డి॥ ము॥ కోర్టులో

అసలు నె 137 / 47 రు.

దండు వెంచిరెడ్డి ... —వాది.

మద్దాలి నాగమ్మ ... —ప్రతివాది.

ప్రతివాదితాలూకు వేలంకావలసిన ఆస్తిపట్టీ:

ఒంగోలు సబ్ రిజిష్ట్రరు యిలాకా యెడుగుళ్ల పాడు గ్రామంలో: [తూ] ఆలా అయ్యన్న వగైరాల గోడ [ద] మద్దాలి సుబ్బారావు — నాగమ్మ ఉమ్మడిగోడ [ప] గల్లిబజారు [ఉ] మద్దాలి కోటేశ్వరరావు ఇంటిసరిహద్దుగోడ యీ హద్దుల లోని యిల్లు, పంచలుసహా పెంకుటిల్లు 6 గదులు ఖాళీ స్థలం సుమారు 3 గజాలు.

—వేలంవాయిదా 24–10–49
—ఫర్దు హీరింగు 31–10–49

ఉప్పలపాటి సుబ్రహ్మణ్యం,
వాదిఅడ్వొకేటు.

గుంటూరు

గుండ్లకమ్మ రాజకీయాలు

రాజకీయజ్ఞుడు

ఇప్పటివరకు జిల్లాకాంగ్రెసు సంఘంద్వారా ఎన్నికలప్రచారం ప్రారంభింపబడలేదు. మొన్న జిల్లాకాంగ్రెసు కార్యవర్గం సమావేశమై ఒక ఉప సంఘాన్ని వేసింది. ఇక సరిగ్గా రెండువారాలు మాత్రమేవుంది. యిప్పటికైన వెంటనే ప్రచార కార్యక్రమం ప్రారంభించాలి. ఇప్పటివరకు రంగాగారి సంచారంలోమినహా ప్రజలందరికి తెలి సేట్టుగా కాంగ్రెసుప్రచారంలేదు. సోషలిస్టు పార్టీ మాత్రం గ్రామంలోనున్న యితరపార్టీల పెద్దలను కలియడంతప్పితే బహిరంగసభలుగాని, కరపత్రాలద్వారాగాని ప్రచారంలేదు. జిల్లాలో సామాన్య ప్రజలలో ఎన్నికల వాతావరణమేలేదు. ఇలాంటి ప్రచారంవలన ఓట్లురావచ్చును, గెలువ వచ్చునుగాని, జాతీయధోరణిలో చాల పతనం చెందామనే చెప్పవచ్చును.

జిల్లా మొత్తంమీద 10, 12 మంది పేదప్రజా సేవకులు అభ్యర్థులుగావున్నారు. వారికి పెట్రోలు ఖర్చులుగూడలేక చాల అవస్థపడుతూ వున్నారు. జిల్లా మొత్తంపైన నిర్మాణయుతంగ ఒక సమైక్య మైన ఎన్నికలప్రచారంలేనందున యీ పేదఅభ్యర్థులు నిలబడ్డ నియోజకవర్గాలలో యిప్పటివరకు ఎన్నికల కార్యక్రమం ప్రారంభింపబడలేదనే చెప్పాలి! అందువలన జిల్లాకాంగ్రెసు సంఘం వారో లేక రాష్ట్రసంఘంవారో కొంత ధనసహాయం చేయాలి. లేక పోటీలేకుండ ఎన్నుకోబడిన వారినుండిగాని, జిల్లాలోనున్న కాంగ్రెసు అభిమానులలో, అభ్యర్థులలోనున్న ధనవంతులనుండిగాని కొంతసహాయం చేయించాలి. వీరు ఓడిపోవడం సంభవిస్తే కాంగ్రెసుప్రతిష్ట చాలదెబ్బతింటుంది. రామసుబ్బారావు, వెంకటపతిరావు, రజాక్, హసన్, హాజీల్, యాదరస్, బత్తుల రామదాసు, కాపూరి వెంకయ్యలు నిరుపేదలు. ముఖ్యంగ వీరిని గెలిపించవలసినభారం అధికారపక్షీయులు, జిల్లాలోనున్న కాంగ్రెసు ప్రముఖుల పైనున్నది—

* * *

వెలువోలు సీతారామయ్యగారు కాంగ్రెసుకు రాజీనామానిచ్చి వారిఫిర్కాలో అన్నిగ్రామాలు తిరిగిచూచి లాభంలేదని తెల్సుకొని కాంగ్రెసుకు అనుకూలప్రచారం చేయవలసిందిగా తనగ్రామస్థులకు కబురుచేస్తూ యీవిషయాన్ని కరణంవారికి తెలిపారట. లాభంలేదని వచ్చినా, యేలా వచ్చినా అభిప్రాయాన్ని మార్చుకొని సరియైన పంథాలోపడ్డందుకు అభినందించకతప్పదు. ఇప్పటికైన రామబ్రహ్మంగారు అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంటె ఎంతోమంచిది. లేకపోతే డిపాజిట్టురావడమే అనుమానంఅవుతుంది.

కాంగ్రెసులోవుంటూ కాంగ్రెసు వ్యతిరేక ప్రచారంచేస్తున్నవారు సీతారామయ్యను అనుసరించడం ప్రజలకు, వారి స్వార్థాలకు ఎంతో లాభం—

* * *

పల్నాడు, వినుకొండ తాలూకాల్లో కాంగ్రెసు, వ్యతిరేకులు, ఆసేసిద్ధాంతంపైనకాకుండా కులధోరణిలో ప్రచారాలు జరుగుచున్నాయి. కాంగ్రెసు యితరపోట్లనుండియైన జాతీయధోరణిలో ప్రచారంచేసి ప్రజలమధ్య, జాతీయతత్వాన్ని కల్గించకపోతే యిప్పుడు రేగిన కులతత్వం ముందు ముందుకాంగ్రెసుకు ఎంతోనష్టంకల్గిస్తుంది.

ఇరు బృందాల నాయకులు రాజకీయాలు ఆడుకోవడంతోనే కాలం వెళ్లబుచ్చుతున్నారు. అందువలన సామాన్యకాంగ్రెసు ప్రచారకులే స్వయంగాపదిమందితో ఒకజట్టుగాఏర్పడి గ్రామ గ్రామంలో ప్రజలందరికి కాంగ్రెసుసందేశము వినిపించకపోతే, కాంగ్రెసు గ్రామ పార్టీ పెత్తనదార్ల చేతుల్లో పడిపోయి సామాన్యపేద రాజకీయవాదులకు యింకా దూరమై పోతుంది. అందువలన యిరుపక్షాలలో నున్న సామాన్య కాంగ్రెసుసేవకులు రాబోయ్యే ప్రమాదాన్ని గుర్తించి వ్యవహరించవలెగాలి.

గుంటూరు మునిసిపాలిటీ

గుంటూరు మునిసిపాలిటీ ఎన్నికలలో 32 సీట్లకుగాను 12 మంది కాంగ్రెసువాదులు గెలుపొందారు. తతిమ్మా 20 మందికి ఎవరిపార్టీ వారిదే. యింతతక్కువమంది గెలవడానికి సెలక్షన్లు సరిగా లేవని మంత్రివర్గ పక్షంవారివాదం. ఆ ప్పాడె అధ్యక్షుని ఎన్నికకు పాచికలు ప్రారంభించారు. జాలయ్య, ప్రసన్నరావులు ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటుంటె, వర్తకప్రముఖుడు కాంగ్రెసువాది గుంటూరు నరసింహారావుగారు, . మద్రాసునుండివచ్చి వారిద్దరిని సమాధానపరచి అక్కేశ్వరరావుగారిని అధ్యక్షఅభ్యర్థిగా నిర్ణయం చేసి పోయారు. అయితే వీరికి ఖాయంగావుంది. నడింపల్లివారికి 12 మంది కాంగ్రెసువాదులు, యస్. వి. యల్. నరసింహారావు గారొకరు మొత్తం 13 రున్నారు.

మహ్మదీయులు ఆరుగురున్నారు. వీరికి యిరు పక్షాలవారు వైసుప్రెసిడెంటు యిస్తామంటున్నారు. అయితే యీఆరుగురుగూడ సమైక్యంగా కారు. రెండు ముఠాలు. మధ్యలో సలాంగారిది వేరే నాటకం. మహ్మదీయులు ఆరుగురిలో ఖాయంగా యిద్దరు నడింపల్లివారికి వుంటారని. యికపోతె రెండుమాత్రం కావాలి.

అవలి పక్షంవారికి యిప్పటి కున్నది. ఆరుగురు మాత్రమే. వైసుప్రెసిడెంటు, వేరంతో మహ్మదీయులలో నల్గురు సంపాదించినా, యింక ఏడుగురు కావలసి వస్తారు. ఏడుగురు సంపాదించాలంటె ఎంతదబ్బుంటేమాత్రం సాధ్యమా! దబ్బుకంటె నడింపల్లివారి పలుకుబడి హెచ్చుపనిచేస్తుందని ఎన్నికల్లో తేలింది.

కాంగ్రెస్ పార్టీకి 12 మంది వున్నారు. తతిమ్మావారు ఎవ్వరికివారె. ఒకవేళ, అధ్యక్షఎన్నికలో డబ్బు పలుకుబడిలో ఓడించినా ప్రతిసమావేశానికి ఎంత ధనం కావలసి వస్తుందో! నీకటి బజారు సంపాదనా ధనం గుంటూరులో జాస్తిగావుంది కాబోలు!

అధ్యక్షఎన్నికలోకూడా కాంగ్రెసు అభ్యర్థి తప్పక గెలుస్తాడని నరసింహారావుగారు పూర్తి విశ్వాసంతో వున్నారు. అయినా డబ్బు విలువ ఎంతో చూద్దాం!

తెనాలి మునిసిపాలిటి

కాంగ్రెసు పాల్గొనడంలేదు. రాజకీయ పార్టీలలో సోషలిస్టుపార్టీ పాల్గొంటున్నది. సోషలిస్టులూ మంత్రివర్గ పక్షంవారుకలసి పనిచేస్తున్నారు. వీరి అధ్యక్ష అభ్యర్థి వన్నపనేని వెంకటాద్రిగారు.

ఈసారి రావి సత్యనారాయణ, వల్లమూడి కోటయ్యలు దూరంగావుండి పార్టీలు నడిపిస్తున్నారు. కాంగ్రెసు పాల్గొననందున ధనం హెచ్చుగ ఖర్చయ్యేసూచనలు కన్పిస్తున్నాయి. సోషలిస్టు పార్టీ పేర యిద్దరు, ముగ్గురు అభ్యర్థులకంటే హెచ్చురారని! ప్రతివార్డులోను తీవ్రమైనపోటీలు జరుగుచున్నాయి.

జిల్లాబోర్డు ఎల్. టి. ల సమావేశం

జిల్లాబోర్డు ఉన్నతపాఠశాలలోపనిచేసే ఎల్. టి. లు గుంటూరులో సమావేశమయ్యారు. 300 మందికిగాను 30 మంది వచ్చారు.

హెడ్మాస్టర్ల ఖాళీలువస్తే జిల్లాబోర్డులో పనిచేస్తూ సీనియారిటీ సంపాదించు కున్నవారినికాకుండ బయటిజిల్లాలనుండి వచ్చినవారినో; కమిటీన్యాయశాఖల్లో పనిచేస్తున్నవారినో హెడ్మాస్టర్లుగా వేయడం జరిగింది. అది అన్యాయమని ఈ 30 మంది సభలో తీర్మానించారు. ఎంతమందిచేసినా యిలాంటి న్యాయమైనకోర్కెను జిల్లాబోర్డువారు మన్నించడం సబబుగావుంటుంది. ఎల్. టి. లందరికి గవర్నమెంటు స్కేలు ప్రకారము జీతాలివ్వవలసిందిగా యింకోకోర్కె.

ఎల్. టి. లు సంఘంనిర్మాణంచేసుకొని ఒక తాత్కాలిక కమిటీనికూడ యెన్నుకొన్నారు. ఇలాంటిసభల్లోనె, వారి కోర్కెలతోపాటు, విద్యార్థుల పురోభివృద్ధికి మార్గాన్వేషణమై కూడ చర్చించితే ఉపాధ్యాయులు, ప్రజలఅభిమానాన్ని చూరగొంటారు. అప్పుడు వారికోర్కెలు తీరేందుకు అవకాశాలుంటాయి.

పోస్టుమాస్టర్

నెల్లూరు పెద్దపోస్టుమేస్టరు సి. యస్. ఫెర్నండెజ్ గారు గత 1½ సం॥గా నెల్లూరు పోస్టాఫీసుకు నూతనోత్తేజాన్నిచ్చి విమానవేగంలో నడిపించి, టవునులో ప్రజలకు మంచిసౌకర్యాన్ని కల్పించాడు. ఉదయం పదకొండుమందే ఉత్తరాలు పుచ్చుకొని ఇట్లాచూచేప్పటికెల్లా వుత్తరాలకట్టలో పోస్టుమేన్ దర్శనమయ్యేది. మునిసిపల్ కమీషనరుగా వుండిపోయిన సి. నరసింహం,వీరూ ప్రత్యేకంగా చెప్పుకోతగిన వ్యక్తులు.

ప్రమోషన్ మీద మధురకు వెళ్లుతున్న వీరికి మా శుభాకాంక్షలు.

సౌత్ ఇండియా
కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్,
హెడ్ ఆఫీసు :: మద్రాసు

★

శ్రీ వి. పార్థసారథి,
బి. ఎ. బి. ఎల్.
అధ్యక్షులు.

శ్రీ వేమవరపు వెంకటాచలంపంతులు,
యం. ఎ. బి. ఎల్.
కార్యదర్శి.

★

నెల్లూరుజిల్లాలో లాభదాయకమైన ఇన్సూరెన్సు నిబంధనలమీద ఉత్సాహవంతులైన యేజంట్లు — స్పెషల్ యేజంట్లు — ఆర్గనైజర్లు కావలెను.

వివరాలకు: హెడ్ ఆఫీసుకుగాని - క్రింది చీఫ్ ఏజంటుగారికిగాని వ్రాయండి.

డాక్టర్ బి. ఏ. నాయుడు.
చీఫ్ ఏజంటు, 62, ట్రంకురోడ్డు — నెల్లూరు.

ఫిక్సెడ్ డిపాజిట్లు తీసుకోబడును

ది నెల్లూరుజిల్లా గవర్నమెంటు ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి లిమిటెడ్,
నె 5313 రు. మద్యపతివారివీధి — నెల్లూరు.

కాలపరిమితి :—	వడ్డిరేటు
ఒక సంవత్సరము మించని కాలము	3 %
ఒక సంవత్సరముకు మించి రెండు సంవత్సరములకు మించని కాలము	3½%
రెండు సంవత్సరములకు మించిన కాలము	4 %

★ కొద్ది డిపాజిట్లుమాత్రమే తీసుకొనబడును. కావున త్వరపడుడు ★
వివరములు సొసైటీఆఫీసులో తెలుసుకొనవచ్చును.

— బి. మృత్యుంజయుడు — సెక్రెటరి.

(ఆఖరుకాలం తరువాయి)

అరెస్టయినవారు

నెల్లూరు వాస్తవ్యులు (1) నెల్లూరు రంగారెడ్డి (2) మల్లెల రామచంద్రయ్య (3) అమర్నాధిన రామయ్య (4) గడ్డం రమణారెడ్డి (5) కిన్నాటి త్రిప రాఘవయ్య మొత్తం 5 గురున్నూ.

యల్లాపాళెం వాస్తవ్యులు (6) కిన్నారెడ్డి శంకరరెడ్డి (7) కట్టా పిచ్చిరెడ్డి (8) మేడ గోపాల్ రెడ్డి (9) పూండ్ల లక్ష్మినర్సారెడ్డి (10) మేడ పాట్టాభిరామరెడ్డి (11) అల్లూరు శంకరరెడ్డి (12) చేజర్లాపేం యూ 7 మందిన్నీ–

(13) పెనుబర్తి, గాలి జయరాంరెడ్డి. (14) నిడుగుంటపాళెం, నెల్లూరు రమణారెడ్డి. (15) అమ్మవారిపాళెం, కొమ్మిఅదెయ్య(16) కొండూరు పద్మరెడ్డి సుబ్బరామరెడ్డి (17) పళ్ళెలు పారి సైకిలు కట్టా వెంకురెడ్డిగారలు.

వీరిని అరెస్టుచేసి పోలీసు వ్యానులోఎక్కించుకొని పోయిరి. ఈ మహోద్యమానికి ట్రంకురోడ్డులోని లక్షలకొలది ప్రజలు మూగిపోయిరి. ఈప్రజా కెలుకను ఎందరో ఫోటోలుకూడా తీసినారు.

Tender Notice

Tenders will be received by the Commissioner Nellore Municipality up to 4 P. M. on 15–9–49 individually for Road Works and other Municipal Works costing about Rs. 16,087/ and will be opened by him at 4-30 P.M on the same day in the presence of such of the tenderers as choose to be present. The details of works and copies of tender notices and documents can be had from the Municipal Engineer, Nellore. The tenders should be in the prescribed form obtainable on payment of Rs. 1/- for each work in case of masonary works and Rs. 1/- in case of all the road works collectively.

Commissioner,
Nellore Municipality.

మంచి యిల్లు అమ్మకము

*

దండువారివీధి డోర్ నెం 165-A 165-B యిండ్లు ప్రత్యేకముగ గాని రెండును చేర్చిగాని విక్రయించబడును. వివరములకు వాకబు తెలిసికొనవచ్చును.

— ఏటూరు శ్రీనివాసాచార్యులు
దండువారివీధి - నెల్లూరు

రద్దుచట్టం చెల్లబడదని వెంకటగిరివారి దావా

వెంకటగిరిరాజాగారు నెల్లూరు ప్రిన్సిపల్ సబ్ జడ్జికోర్టులో 6 తేది ఒకదావా పడవేశారు. ఇందులో ప్రతివాదులు (1) పల్లేటి సుబ్బా నాయుడు (యాకసిరి) (2) బెల్లం ధర్మానా యుడు (పగుటూరు) (3) పెల్లి వెంకసుబ్బారెడ్డి (మాటమడుగు) (4) మనిమాల వెంకురెడ్డి (పిడూ రు) (5) పాట్లపల్లి గురప్పనాయుడు (దర్శి) (6) మాకేపి నర్సయ్య (పొదిలి)

దావాలోని ముఖ్యవిషయం:- వెంకటగిరి ఎస్టేటుకు పర్మనెంటు సెటిల్ మెంటు అన్వయించదని, సన్నదుప్రకారం అంతకుపూర్వంనుండి ఏర్పడ్డ ఎస్టేటని, కావున యీరద్దుచట్టప్రకారం ప్రకటించిన నోటిఫికేషన్ చెల్లదని, యీచట్టం చేయడానికి ప్రభుత్వానికి అధికారంలేదని, యీ ఎస్టేటు సన్నదుప్రకారం ఏర్పడ్డదిగాని, పర్మనెంటు సెటిల్ మెంటు రెగ్యులేషన్ ప్రకారం ఏర్పడ్డదిగాదని, కావున యీరద్దుచట్టం యీఎస్టేటుకు అన్వయించదని, అధికార సరిహద్దులు దాటి స్పేషల్ ఏర్పరచబడిన, నోటిఫికేషన్ అయినది మొదలు పైప్రతివాదులు, యితర రైతులు మాకు హక్కులేదని, ప్రభుత్వానికే హక్కున్నదని తమకు శిస్తులు వగైరాలివ్వకుండా తిరస్కరించారని, యికమీదనుండి తమకూ, రైతులకున్న సంబంధ బాంధవ్యాలు భంగపరచడానికి యీచట్టం ఉపయోగించదని డిక్లరేషన్ యివ్వవలసినట్టు కోరబడినది. తమకు పాకీగా 12,37,336 రూ తమకు రావలసియున్నదనికూడా అందులో వుదహరించారు. 500 రూపాయల స్టాంపుమీద డిక్లరేషన్ దావావేయబడినది.

ప్రభుత్వానికి రెండుమాసాల నోటీసుతోడునా బట్టే యిప్పుడు రైతులమీదమాత్రమే దావావేశారు ప్రతులు. తర్వాత ప్రభుత్వాన్నికూడా పార్టీగా చేర్చవచ్చునని యితర్లంటున్నారు. దావా అర్జీ 46 పేజీలు టైపులోవున్నది. ఈదావా అర్జీ మద్రాసు నుంచి రాబడినది. ఇక్కడ ఎడ్. పురుషోత్తమ రావు, టి. రంగాచారిగారలు ఈదావా వకీల్లుగా వున్నారు. ఆతనికే సరైన కాంపై వున్నారు.

వెంకటగిరి ఎస్టేటుస్వాధీనం

7 తేది వెంకటగిరి ఎస్టేటును ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. వివాహాదులలో పసుపుకుంకుమ నిక యిచ్చినవి అనే మెదలను కారణాలతో కొన్ని గ్రామాలు తప్ప తక్కిన ఎస్టేటంతా నిరాక్షేపణగా స్వాధీన పర్చిరి.

వెంకటగిరి తాలూకాకు అన్న దాణి మూర్తులవారు యాలుగారిని, మన్నార్పోలూరు, నాయుడుపేట మల్లాం, మనుబోలు తాలూకాలకు కలిసి పోలు వీర్రాఘవులు నాయుడుగారిని, దర్శి- కొవ్వూరు తాలూకాలకు కలిసి చేకురెడ్డి పాపారెడ్డి గారిని తహశీల్దార్లుగా వేసిరి.

సాధికార- అప్పిరెడ్డి రాఘవయ్య, మూర్తేశపు ఎ. వి. నాగయ్యనారాయణ - డిప్యూటి కలెక్టర్లుగా నియమించిరి.

నెల్లూరు తాలూకాకు గుంటూరు కల్కర్రు నియమించును.

నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

లంచాల విచారణ

రాపూరు తహశీల్దారుగా వుండిన అమీర్ సాహెబ్, హెడ్ గుమస్తా రాఘవాచారి, డఫేదారు, లంచాలు తీసుకొన్నారనే నేరం స్పెషల్ ట్రిబ్యునల్ యెదుట ఈనెల 15, 16 తేదులలో నెల్లూరులో విచారణ జరుగబోతున్నది. ట్రిబ్యూనల్ సభ్యులను ఛార్జిషీట్ రామచంద్రరావుగారు మాత్రం విచారణజరుపుదురు—

జిల్లాబోర్డు

లింగమూరు కాంగ్రెస్ మెజారిటీలో సంతకం పెట్టి నాడు, పెట్టినాడు, పెట్టినాడు. 250 రూపాయలకు పన్ను ఖర్దుకూడా కోన్నారు, ధరిస్తున్నారు, దర్శనమిస్తున్నారు,

వల్లపురెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి ఖద్దరు వృత్తాంతాన్ని గూర్చిన కథవార్త ఈదినం ప్రెస్ పేరి గ్రామములలోకూడా రాలేదు, రాకతప్పదు, వస్తుంది వచ్చితీరుతుంది.

కమ్యూనిస్టులు ప్రెస్ పేరు లేకుండా కర పత్రాలు వేస్తే పోలీసు ఏంచేస్తున్నదని. పౌరులు స్వతంత్ర అభ్యర్థి పక్షంగానూడా ప్రెస్ పేరు లేని కరపత్రాలను తమ్మురిస్తున్నది. ఏంపోలీసూ! ఇంతేనా మీసమర్థత?

* * *

జిల్లాబోర్డు అభ్యర్థిగా తమ్ము పెట్టె చేయని పి. సి. సి. మెంబరైన విప్పగుంట వీరాంజనేయులుగారు పినతల్లి కుమారుడైన విప్పగుంట కరణాలయణను కాంగ్రెస్ పోటీగా వేయించినాడనే అపవాదాన్ని ఎవరు కాదంటారు?

వీరాంజనేయులుగారూ! అట్లా! అర్జంజూనయ్యా! అబ్బెబ్బెబ్బె!! ఎంతపెద్దమన్న, ఎంత పెద్దమన్న!!!

చీల్లాటగాంగి పట్టుబడ్డది

నెల్లూరు ఆత్తోటు గ్రిడ్లూరు పాండురంగారావుగారి వీధిలో యల్లాయపాళెంవాస్తవ్యుడు కట్టా వెంకురెడ్డియొక్క మిలిటరీ హోటలులో పెద్ద పేకాటమూకాను నెల్లూరుపోలీసు 6–9–49 తేది సాయంత్రం చుట్టుముట్టి చీల్లాటవారిని 16 మందిని, హోటలు పొప్రైటరును అరెస్టుచేసెను. కొండు రు 1577-3-1 న్నూ, 15 చీటిపాపలు, 1 ఫ్లైటుపేకముకూడా పట్టుపడుచున్నది.

—కొంత మొదటికాలం పైన

FRIENDS & Co.,

(Elegant Stores' Upstairs)
TRUNK ROAD NELLORE

*

A Well equipped up-to-date Hospital for all diseases of watches clocks etc. with guaranteed cure.

—*A. RAGHURAM*

జిన్టాన్ మాత్రలు

జగత్ప్రసిద్ధిచెందిన సువాసన టానిక్ మాత్రలు ఆరోగ్యమును బలమును చేకూర్చును

రెడ్ పిల్స్ (RED-PILLS)	★	సిల్వర్ పిల్స్ (SILVER PILLS)
320 మాత్రల ప్యాకెట్		1000 మాత్రల ప్యాకెట్
60 ,, ,,		150 ,, ,,

Sole Stockists For Nellore Dt.,

వాసన్ & కో.,
W. 17/63 నెంబరు, ట్రంకురోడ్డు – నెల్లూరు.

ఏటూరు ★ అశోక
స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేతకుష్ఠు ప్రదరము—ఋతుశూలలు—ఋతుబద్ధము—నడుమునొప్పి—కడుపులేకుండుట—బలహీనము మొదలగు గర్భకోశవ్యాధులకు తొలగించి ఆరోగ్యమునిచ్చును—

నెం సీసా రు 2—8—0 లు

సి. ఆర్. గోపాల్ బ్రదర్సు * బ్రింజిరోడ్డు :: నెల్లూరు

EARN Rs 17,476 By an investment of Barely Rs. 5-8-0

★

No Matter what you do or where you are. Be a student, an officer or a business man, male or female, young or old, you can earn the aforementioned amount if you should so wish. No experience necessary.

Write for free particulars and see for yourself how to do it.

The Mutual Money Circulation Society,
P. O. Box No. 655, Royapettah - Madras No 14. S. India

నెల్లూరు జిల్లాబోర్డు ఎన్నికలు

(మొదటిపేజీ కొరవ)

కున్నూరు రెండు కోటలు కాంగ్రెసుకు రక్షణగా పరాయి పక్షానికి అభేద్యదుర్గాలుగా వున్నవి. కావున కాంగ్రెస్ యుక్కువ మెజారిటీతో గెలుస్తుంది. కలువాయి రెండు పక్షాలు ఏకంగా పని చేస్తుండడం పరిశీలనార్హం.

• • •

జిల్లా మొత్తానికి ఏ రెండు మూడు స్థానాలలో తప్ప తక్కిన స్థానాలన్నీ కాంగ్రెస్ సాధిస్తుంది.

రాపూరు:— కాంగ్రెసు అభ్యర్థి రామానాయుడు ఇక్కడ తప్పక గెలుస్తాడు. కానీ తానిక్కడ విత్‌డ్రా చేసుకొని ఓపికగా పొదలకూరు ఫిర్కాలో కాంగ్రెసు వ్యతిరేకఅభ్యర్థికి ప్రచారంచేస్తాడట. ఎంత అవినీతి! ఎంత పరిశీమాలినతనం! ఎంత బరితెక్కువ! తనకు మెడకు గుండె ల్లేకుంటే ముక్కుకైనా పెట్టుకోండిబాబూ, అని చెప్పి వుంటే ఎంత బాగావుండేది. ఇక ఆ కుటుంబం ఆ తాలూకాలో తలెత్తుకొని తిరుగగలదా. తినడానికి, కట్టడానికివుంటే చాలునా? నీతినియమాలు లేకుండా మానవులు బ్రతికేదమనేది యెందుకు? ఊరికే మెడ్రాసుదికిగా రాపూరు నడివీధిలో కూర్చున్నా ఓటర్లు గెలిపిస్తారే! ఈపాటికి విత్‌డ్రా గనుక చేయకుండావుంటే ఇప్పటికైనా తెలివితెచ్చుకొని విత్‌డ్రా చేసుకోకుండా నిలబడవయ్యా! శాశ్వతంగా నీ కుటుంబం అప్రతిష్టకు ఆహుతికాకుండాచేయి. కాంగ్రెసుకు పనువుదక్కించు.

కాలవ రామిరెడ్డిని విత్‌డ్రా చేయించకుండా వుంటే ఈనాడు ఎంత బాగుండేది.

గంగిశెట్టి వెంకటరత్నంగారు కాంగ్రెసుకు వ్యతిరేకంగా చేయలేదట. అదిగదా ముమ్మందు తన నిజాయితీని చూపు పర్చుకోడానికి తగినమార్గం. గంగిశెట్టి ఒకవేళ కాంగ్రెస్ అభ్యర్థికి రాపూరులో పనులుకోంటే నిశక్తిని ధారపోసి పొదలకూరు కాంగ్రెస్ అభ్యర్థికి పనిచేయవయ్యా. కొల్లు వెంకు నరసింహం ఏనాడూ కాంగ్రెసుకు వ్యతిరేకే. అతనివాడు వ్యతిరేకంగా చేస్తున్నాడంటే అతని స్వభావం. అతనికొక జమీందారీ గాంభీర్యమున్నది. ఇనాముల పరిశ్నలో రైతులకు ఇతను వ్యతిరేకుడు. పనువుకున్నాడేగాని రాజకీయ పక్షం ఇతని వ్యక్తిత్వంలో కనిపించదు. కచ్చేరి దఫా కావనసభకు నిలవాలని కాంక్ష. ఇంతకంటే రాపూరు తాలూకాకు వునుకుడు కొరకడు కాబోలు. ఏనాడైనా ప్రజలకోసం ఇతడు చేసిన మేలుంటే చెప్పమనండి. అతని సంగతిపోనిండి గంగిశెట్టి వెంకటరత్నం మొదలైనవారంతా ఈ ఫిర్కా నిలబడి ఈ ఫిర్కా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించవలెనని కోరుతున్నాము.

రామానాయుడు 6—9—49 తేదీ విత్‌డ్రా చేసుకున్నాడట. పాపం క్షమించుగాక!

• • •

కనియంపాడుఫిర్కా:— ధనెంకులనరసింహం మీద పోటీగావేసిన పంది రెడ్డి శేషయ్య వదులుకొన్నాడట. శ్లాఘనీయమైనపని చేసినాడు. నరసింహం తాలూకాలో యోగ్యతకలిగిన వ్యక్తి. తాలూకా సంఘాన్ని కూడగట్టుకొని ప్రజాసేవ చేయమని కోరుతున్నాము. ఇక్కడ పోటీవిరమించుటచే 22 సీట్లు కాంగ్రెసుకుపోటీలేకుండా లభించినవి.

• • •

శేషాచలవర్మ:— కాంగ్రెసుకు వ్యతిరేకముగా పోటీచేస్తున్న వేమారెడ్డి వెంకురెడ్డికి ఏ రాజకీయపక్షంలేదుగాని ఇతను వ్యక్తిగా పరిగణించవలసిందేగాని మరొకవిధంగా అనుకోటానికి లేదు. కావుననే ఇతని ముఖ్యబంధువైన రామారాఘవరెడ్డికూడా ఇతని అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెసు అభ్యర్థికి తన పూర్తి సహాయాన్నిచ్చి ఈతాలూకాలో పరిశ్రమవ్యక్తి అనిపించుకొంటున్నారు. ఓ వేమారెడ్డి వెంకురెడ్డీ! నీముఖ్యబంధువూ ఆప్తమిత్రుడూ అయిన రామారాఘవరెడ్డి ఓట్లకే నీవు తెమ్మకోలేక బయటి గ్రామాలకువచ్చి ఏ ముఖంపెట్టుకొని ఓట్లడుగుతావయ్యా? నీవిదివరకు ఏంచేసినావని? పోనీ నీ ముఖ్యబంధువు రామారాఘవరెడ్డి చినచెరుకూరులో హరిజన హాస్టలుపెట్టి దిగ్విజయంగా నడుపుతున్నాడే! గవర్నమెంటుయిచ్చే గ్రాంటుచాలక 3, 4 వేలం చేతిది ధారపోస్తున్నాడే. దీనికైనా నీవు చేసిన సహాయమేదీ? గ్రామాల్లో కక్షలుపెట్టడం, పోట్లాడుకోవడం, కోర్టులెక్కడం, పశిళ్లకుధారపోయడం, ఇదితప్పితే ఈయనకుగాని, ఈయన్ను సృష్టిచేసుకొని వూరేగే వీరి లీడర్లకుగాని రాజకీయ చరిత్ర ఏదీ? ఓటర్లారా! కోటపల్లికూడూరులో వంగల్లు కోదండరామిరెడ్డి పార్టీలోవున్న ఆగ్రామస్థులైన వీరి ముఖ్యబంధువుల ప్రోత్సాహంతో అన్నివిధాలైన సహాయ ఉత్సాహాలతో ఇతను నిలుస్తున్నాడేగాని అన్యంకాదు. కావున ఓటర్లు గ్రామపార్టీ విద్వేషంతో నిలిచే ఒకవ్యక్తిని బలపర్చవలెనా, భారతదేశానికి స్వతంత్రాన్ని సంపాదించి నిలబెట్టటానికీ, అందరికీ భుక్తపర్చటానికీ నిరంతరం కృషిచేస్తున్న కాంగ్రెస్ మహాసంస్థ నిలబెట్టిన అభ్యర్థిని బలపర్చవలెనా, అనేది పరాయిబుద్ధితో గాక స్వబుద్ధితో ఆలోచిస్తే తెలిసిపోతుంది.

చినచెరుకూరు కోడూరు సుబ్బరామిరెడ్డి, ఇక్కడ స్వతంత్రఅభ్యర్థిఅయిన వేమారెడ్డి వెంకురెడ్డికి ముఖ్యబంధువు. ఆయన మొన్న ట్రంకురోడ్డులో ఉపన్యాసంచెలిగిస్తూ తనఅభ్యర్థి సోమశిల్లువాడని తాను 20 ఎకరాలుఇస్తాను, కాంగ్రెస్ వాళ్లనుఇవ్వమని, యేమేమో బురిడీలుకొట్టాడు. ఒకరితో తనకెందుకు? 100 ఎకరాలుండేవాడు అట్లనే 20 ఎకరాలు తనఅనుకున్న పార్టీకో, సంస్థకో ఇవ్వరాదా? పార్టీలకు తప్ప ఇలిబిక్షం - మలిబిక్షం పెట్టని ఈ రెడ్డిగారేమిస్తారే! తనప్రక్క ఇంటివాడూ - తనబంధువూ - తన వూరివాయకుడూ వేమారెడ్డి రామారాఘవరెడ్డిగారు 4 సం॥లుగా తన సర్వశక్తిని ధారపోసి హరిజనహాస్టలు పెట్టి 150 మంది విద్యార్థులను పోషిస్తున్నాడు గదా! పోనీ ఆ హాస్టల్‌కైనా చివరకు ఒక్క విద్యార్థికైనా రు 10/- లు ఇచ్చిన పాపానపోయినాడా ఈ సుబ్బరామిరెడ్డి? ట్రంకురోడ్డులో టపాలుకొట్టే యేమి లాభమయ్యా? నీఅభ్యర్థి సోమశిల్లుపాట్టిఅన్నావే! ఏదీ అతనిచేత ప్రకటన చేయించలేకపోయావా? ప్రజలు ఇట్లాటిస్వార్థపరుల బంధు ప్రీతిపరుల మాయలలోబడక మహాసంస్థయైన కాంగ్రెసుఅభ్యర్థులనే గెలిపింతురుగాక యని కోరుచున్నాము.

కోటపల్లి గూడూరు పార్టీ దారులు 30 వేలు చందావేసుకున్నారట. వ్యతిరేక ప్రచారానికి కారులు, పెట్రోలు, కరపత్రాలు యిత్యాదులక్రింద, సభ్యులు యెన్నికయినతర్వాత ప్రెసిడెంటు ఎలెక్షనులో వ్యతిరేక ఖర్చులక్రింద 10 వేలదాకా బడ్జటువేశారట. పాపం! అమాయకులగు రైతులడబ్బును యెంత దుర్వినియోగం చేయుచున్నారయ్యా!

ఎంతఖర్చుచేసినా యీఫిర్కాలో కాంగ్రెస్ అభ్యర్థి కావలసినంత మెజారిటీతో గెలుస్తాడు.

పేడూరుఫిర్కా — ఎలెక్షను ప్రచారం

రంగం:- వరికొండ నడివీధిలో—

సమయం:- భాద్రపద శుక్లషష్టి సోమవారం, (ఎలెక్షను సభ), కుర్రలక్ష్మ పువ్వాడాంశ ముక—

"నల్లనివాడు బుద్ధినయనంబులవాడల కల్లకంపు పై
జల్లెడువాడు, ధర్మగుణజాడ దొరుకంగనివాడు
యేడ్చురా
జల్లెడుమాయలో పీఠవెంతను కొంచెపు
బోర్డెంటు పై
చెల్లియలార! మీరు కృపాచెంతల శేరుకదమ్మ
చెప్పరే"

29 తేది సా॥ 4 గం॥ ల నుండి మార్చలంతో కారులో దిగింది ఒకముఠా- అముఠాకు నాయకుడైన ఒక భాగవతోత్తముండు-

"పానీయంబులుత్రావుచున్, సొరుగుచున్,
భాషించుచున్, తిట్టుచున్,
తానెవ్వండని ప్రశ్న సేయుచు, వితర్కింబుల్
తగంబల్కుచున్
నానా తక్కువత్రభావ రచనాసంధైక
సంధాయియై
కావంగా నడివీధిలోబడిరి వుల్కాపాత
సామ్యంబుగన్"

అట్లు నడివీధిలోకనబడ్డ మసలమ్మలను పైనము చేతులుబట్టుకొని ఓట్లిస్తున్నిబతిమాలుచూ, సొక్కుచూ, సోలుచూ, ఒళ్లుదెలియక పరమానందభరితాంతరంగులై నడివీధిలోబడిపోయిన ఆపుణ్యపాత్రముని కి చెవులుమూసి, కన్నులుకప్పెట్టి సుబ్బరామరెడ్డి యింటిలో పడవేసిపోయినటువంటివారైరి.

చుట్టుప్రక్క అమ్మలక్కలు ఆపురాణపురుషుని తిలకించి యిట్లువితర్కించుకొన్నారట.

"అమ్మా ఎక్కడెలక్ష్ సెయిది! మహాఅలోన్ని
ద్దమే! స్త్రమే!
యిమ్మాడ్దెక్కడ సూడలేదుగదనే! యీ
పుర్సుడోల్లంట ఆ
కమ్మట్లుంచుడు తాగి పీకబడ మూకున్ మాడ
కోతేపెనో

సెమ్మా! మీరయినా వచింపరగరే,
ఫీకోట్టరే! తిట్టరే"

ఆరాత్రి ఆనాయకోత్తముని ఉల్లిపాయలతోను, దర్వేశ్లతోను కేజతేర్చగామరుగేలా కారులో తనపక్షప్రచారానికి రైలుకేపోయిరు.వనిబంగరారుడు నారతోత్తముడు సురాపాన ప్రమత్తుండైనకమునకు చెప్పనని నూతుండు గౌనకాది మహామునులకుం జెప్పె.

—రంబురుడు.

రాజమండ్రి డి॥ ము॥ కోర్టులో

E. P. 61/49 S. C. 232/48

కొన్నలగడ్డ శివయ్య ... —వాది.
పల్లా అప్పారావు ... —ప్రతివాది.

(పల్లా అప్పారావు సా॥ బొల్లెద్దుపాలెం.)

యీ నెంబరులో వాది ప్రతివాదిపైన పొందిన డిక్రీ బాకీగాను ప్రతివాది తాలూకు దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వాది వేలంకు తీసుకువచ్చినాడు. సదరు వేలం 25—10—49 తేదీకి వాయిదా అయివున్నది. సదరు తేదీ వుదయం 11 గంటలు లగాయితు పైకోర్టువారిఎదుట వేలం వేయబడును. గనుక కావలసినవారువచ్చి సదరు తేదీన పాడుకోవలసినదిగా యిందు మూలముగా తెలియచేయడమయినది.

— షెడ్యూలు —

తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి తాలూకా రాజమండ్రి సబు రిజిష్టారులో చేరనటువంటిన్నీ ప్రతివాది స్వాధీనానుభవములలో వున్నటువంటిన్నీ జిరాయితీ మెరక నెం 308/1 రు యం 0—66 ట్లున్నూ, నెం. 308/2 రు యం 0—61 ట్లున్నూ మెరక యం 1-27 ట్లు భూమిలో అవిభక్తపు ½ వంతు వాటాభూమిన్నీ అందులోవున్న నానా విధ ఫలవృక్షములుసహాయున్నూ.

—చావలి బంగారరాజు, వాదిఅడ్వొకేటు.

న్యూ ఇండియా

అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడాఫీసు - బొంబాయి.

★

హిందూదేశములో అగ్రస్థానమందున్న భీమాసంస్థ.

జీవిత—అగ్ని—నౌకా—ప్రమాద భీమా వ్యాపారాలు నిర్వహిస్తారు.

అధ్యక్షులు: ఎ. డి. షరాఫ్‌గారు.

ఉపాధ్యక్షులు: జె. ఆర్. డి. టాటాగారు

చందాల మూలధనం రు. 3,56,15,270

చెల్లించిన మూలధనం రు. 71,21,055

భీమా చేయువారికిగాని, ఏజంట్లుగా పనిచేయువారికిగాని ఉత్తమమైన స్వదేశీ భీమాసంస్థ.

❊

కె. గణపతి
మేనేజరు-మద్రాసుశాఖ
4, 5 ఫస్టులైనుబీచ్
మద్రాసు 1.

వై. వి. రెడ్డి
కార్యదర్శి-ఆంధ్రశాఖ
గవర్నరుపేట
విజయవాడ.

నెల్లూరుఆఫీసు — స.బేదారుపేట రోడ్డులో

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu Zamin Ryot Power Press 170 Thipparajuvari St., Nellore